ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శుక్రవారం 7 జూన్ 2024 | 5



ఎన్నికల కోడ్ ఎత్తివేత

రాజమహేంద్రవరం, జూన్6(ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల-2024 ప్రవర్తనా నియమావళి(ఎన్నికల కోడ్) గురువారం సాయంత్రం 5 గంటలతో ముగిసిందని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. మార్చి 16వ తేదీన కోడ్ వచ్చి 83 రోజుల పాటు అమలులో ఉందన్నారు. నేటి నుంచి విజేతలైన అభ్యర్థులు విజయోత్సవాలు జరుపుకోవచ్చని.. విగ్రహాల ముసుగులు తొలగించాలని సూచించారు. కోడ్ కారణంగా ఆగిపోయిన అభివృద్ధి పనులు పునఃప్రారంభమవుతాయన్నారు.







గెలుపు ఆనందం

గెలుపు ఆనందాన్ని కూటమి అభ్యర్థులు చంద్రబాబుతో పంచుకుంటున్నారు.. ఒక్కొక్కరుగా వెళ్లి ఆయనను కలుసుకుంటున్నారు.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి కూటమి అభ్యర్థులు కంటి మీద కునుకు లేకుండా గడిపారు.. అయితే ఫలితాలు కూటమికి అనుకూలంగా వచ్చాయి.. అఖండ విజయాన్ని అందించాయి.. వైసీపీని మట్టి కరిపించాయి. వైనాట్ 175 అన్న జగన్‌ను ఓటర్లు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. కూటమికి 164 స్థానాలు కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో కూటమి అభ్యర్థులు విజయోత్సాహంలో ఉన్నారు. రాష్ట్రానికి కాబోయే సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే విజేతలుగా నిలిచిన అభ్యర్థులు కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలుగు దేశం పార్టీ సెంట్రల్ కార్యాలయం మంగళగిరిలో గురువారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే విజేత ముప్పిడి వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమని రామకృష్ణారావు కలిశారు. - కొవ్వూరు/ రాజమహేంద్రవరం సిటీ



జేసీ తేజ్‌భరత్‌కు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

దేశంలో మొదట ఫలితం రాజమండ్రి రూరల్

జేసీ తేజ్ భరత్‌కు కలెక్టర్ అభినందన

రాజమహేంద్రవరం, జూన్6(ఆంధ్రజ్యోతి) : దేశంలోనే మొదటగా రాజమహేంద్రవరం రూరల్ నుంచి టీడీపీ అభ్యర్థి గోర్లంట బుచ్చయ్యచౌదరి విజయం సాధించినట్టు ప్రకటించిన జేసీ తేజ్ భరత్‌ను కలెక్టర్ డా. కె.మాధవీలత గురువారం అభినందించి మాట్లాడారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం ఆమె రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. వాస్తవానికి రౌండ్లను బట్టి రాజమహేంద్రవరం రూరల్ ఫలితం ఆఖరున ప్రకటించాలి కానీ అక్కడి ఆర్వో, జేసీ ఎన్.తేజ్‌భరత్ చొరవ, కౌంటింగ్ అధికారుల సమన్వయంతో మొదటి ఫలితంగా వచ్చిందన్నారు. జిల్లాలోని ఎంపీ స్థానంతో పాటు మిగతా అసెంబ్లీ ఫలితాలు అందరికంటే ముందే ప్రకటించగలిగామన్నారు. రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, వారి సిబ్బంది, ఎంతో నిబద్ధతతో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేశారన్నారు.మీడియా పోషించిన పాత్ర వల్ల ఎన్నికలు సజావుగా సాగ డానికి ఉపయోగపడిందని చెప్పారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎస్పీ పి.జగదీశ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించారని ప్రశం సించారు. జేసీ ఎన్.తేజ్‌భరత్, మునిసిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ కె.మాధవీలత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే తామంతా పనిచేయగలిగామన్నారు. సమావేశంలో డీఆర్వో జి.నరసింహులు, సబ్‌కలెక్టర్ అశుతోష్‌మిశ్రా, ఆర్డీవో ఎ. చైత్రవర్షిణి, కెఎల్ శివజ్యోతి, ఆర్‌వీ.రమణ నాయక్, ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.



ఆనందం పంచుకున్నారు: రాజమండ్రి ఎంపీ విజేతగా నిలిచిన తల్లి దగ్గుబాటి పురందేశ్వరికి స్వీటు తినిపిస్తున్న కుమార్తె, కుమారుడు (ఫైల్)

మంత్రులూ.. మటాష్!









కూటమి సునామీలో ఇద్దరు జిల్లా మంత్రులు గల్లంతు

- పనిచేయని జగన్ మంత్రం
- స్థానాలు మార్చినా ఫలితం శూన్యం
- మద్దిపాటి చేతిలో మంత్రి వనిత ఓటమి
- గోరంట్ల చేతిలో మంత్రి వేణుకు పరాజయం
- వనిత స్వగ్రామంలోనూ కూటమిదే పైచేయి
- గోరంట్లకు 64,090 ఓట్ల మెజార్జీ
- మద్దిపాటికి 26,784 మెజార్టీ
- ఎక్కడా ప్రభావం చూపని మంత్రులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కూటమి సునామీలో అందరూ కొట్టుకుపోయారు.. మంత్రులూ లేదు.. ఎమ్మెల్యేలు లేదు.. ఏడుకు ఏడు నియోజకవర్గాల్లోనూ ఓటరు ఎవరినీ చూడలేదు.. జిల్లా వ్యాప్తంగా ఒకటే తీర్పునిచ్చారు..వైసీపీ జిల్లా మంత్రులు మరీ ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నారు. జిల్లాలో ఏకంగా ఐదేళ్ల పాటు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తానేటి వనిత తొలిసారిగా బరిలో దిగిన టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు చేతిలో ఘోరంగా పరాజయం పాలయ్యారు. ఆమె గత ఎన్నికల్లో కొవ్వూరు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిమంత్రివర్గంలోనే మహిళా శిశు సంక్షేమశాఖ, రెండో దఫా హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో చాలా మంది మంత్రులు కేవలం మొదట రెండున్నరేళ్లు మంత్రి పదవిలో ఉండగా వనిత ఏకంగా ఐదేళ్లూ మంత్రిగా వ్యవహరించారు. అయితే కొవ్వూరులో తీవ్ర వర్గవిభేదాల కారణంగా ఆమె గెలుపు కష్టమనే కోణంలో కొవ్వూరు నుంచి మార్చి గోపాలపురం నుంచి పోటీ చేయించారు. కానీ ఆమె గతంలో గోపాల పురం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత వైసీపీలో చేరారు. ఆమె సొంతూరు గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం యర్నగూడెం. ఆమె తండ్రి కూడా ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ గ్రామంలో మొత్తం 5177 ఓట్లుగా పోలవ్వగా వనితకు 2193 ఓట్లు మాత్రమే లభించాయి. టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు 2774 ఓట్లు లభించాయి. వనిత కంటే 581 ఓట్లు అధికంగా వచ్చాయి.ఆమె సొంతూరులోనే ఆమెకు మెజార్టీ రాలేదు. అక్కడి ప్రజలను టీడీపీ అభ్యర్థి ఆక ట్టుకోగలిగారు. టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు స్వగ్రామం ఇదే నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం పరిధిలోని ప్రకాశరావుపాలెం. అక్కడ నాలుగు పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.అక్కడ పోలైన ఓట్లలో వెంకట్రాజుకు 2101 ఓట్లు రాగా వనితకు కేవలం 1581 ఓట్లు వచ్చా యి. వెంకట్రాజుకు స్వగ్రామంలో 520 ఓట్లు మెజార్టీ లభించడం గమనార్హం. ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వెంకట్రాజు అంచలంచె లుగా ఎదిగి మంత్రి తానేటి వనితను ఓడించి ఎమ్మెల్యే అయ్యారు.ఆయనకు 26,784 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక్కడ మొత్తం 2,11,659 ఓట్లు పోలవ్వగా మద్దిపాటికి 1,14,420 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనితకు కేవలం 87,636 ఓట్లు లభించాయి.జిల్లాలో మరో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ.జిల్లా రాజకీయాల్లో పెద్దాయనగా ఉన్న గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. గోరంట్ల ఇప్పటికి జిల్లాలో 11 సార్లు పోటీ చేశారు. రాజమండ్రి సిటీలో నాలుగు సార్లు గెలిచారు. పొత్తుల కారణంగా రాజమహేంద్రవరం రూరల్‌లో 2014 నుంచి పోటీ చేసి వరుసగా గెలుస్తున్నారు. రూరల్‌లో హ్యాట్రిక్ సాధించారు.సిటీ,రూరల్‌లో మొత్తం ఏడుసార్లు గెలిచారు. ఆయనను ఎలాగైనా ఓడించాలని వైసీపీ కుట్ర చేసి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా ఉన్న వేణును రూరల్‌కు బదిలీ చేశారు. వేణు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కూడా ఉండేవారు. ఆయన టీడీపీ సంప్రదాయ ఓట్లయిన బీసీ ఓటు బ్యాంక్‌ను కొల్లగొట్టే ప్రయత్నం చేశారు.అది నెరవేర లేదు.ఏడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రూరల్ ఎమ్మెల్యే సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఏకంగా 64,090 ఓట్లు మెజార్టీ సాధించారు. రూరల్‌లో మొత్తం 2,02,058 ఓట్లు పోలవ్వగా, గోరంట్ల బుచ్చయ్యచౌదరికి 1,29,068 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి రాష్ట్ర మంత్రి చెల్లు బోయిన వేణుకు కేవలం 64,090 ఓట్లు లభించాయి. ఇలా ఇద్దరు మం త్రులు ఓటమి పాలయ్యారు.



సరిదిద్దుకుంటాం : గూడూరి

రాజమహేంద్రవరం, జూన్ 6(ఆంధ్రజ్యోతి: ఎన్నికల్లో ఓటమిపై విశ్లేషించుకుని పొరబాట్లను సరిదిద్దుకుంటామని రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల వారికీ మేలు చేసినా ఎక్కడ తప్పు జరిగిందనేది ఇంకా తెలియడం లేదన్నారు. ముఖ్యంగా మహిళలు, మైనార్టీలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు అందరికీ లబ్ధి చేకూర్చామన్నారు.అన్ని విధాలుగా పని చేసినా ఎక్కడో లోపం ఉందన్నారు. ఆ పరిపాలనా లోపాన్ని పునఃసమీక్షించుకుంటామన్నారు.

చిన్నమ్మ దూకుడు

- జిల్లాలో ఎక్కడా తగ్గలే
- ఏడు అసెంబ్లీల్లో ఆదరణ
- ప్రతి దశలోనూ పైచేయి
- ఎన్‌టీఆర్ కుమార్తెగా గుర్తింపు
- అఖండ విజయం సాధింపు
- 55.38 శాతం ఓట్లు

రాజమహేంద్రవరం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ కుమార్తె ఎక్కడా తగ్గలేదు.. కౌంటింగ్ ఆరంభం నుంచి దూసుకుపోయారు.. రౌండ్ రౌండ్‌కు మెజార్టీ పెంచుకుంటూపోయారు. కూటమి అభ్యర్థి చిన్నమ్మ దూకుడుకు లోక్‌సభ బరిలో నిలిచిన మిగిలిన 11 మంది అభ్యర్థులు ఇంటిబాట పట్టారు. లోక్‌సభ నియోజకవర్గంలో ప్రధానం ఇద్దరి మధ్యే పోటీ జరిగింది. కూటమి నుంచి బీజేపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి తలపడగా ప్రత్యర్థిగా వైసీపీ నుంచి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బరిలో నిలిచారు. రాజమహేంద్రవరం ఎంపీ విజేతగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన దగ్గుబాటి పురందేశ్వరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు శాసన సభ స్థానాల్లో ఎక్కడా తగ్గలేదు. అన్ని సెగ్మెంట్లలో స్పష్టమైన మెజార్టీతో ప్రజలు ఆదరించారు. రాజమహేంద్రవరం సిటీ, రూరల్‌లో కలిపి 3,80,197 మంది ఓటు వేయగా వారిలో సగానికిపైగా అంటే 2,30,909(60.73 శాతం) మంది ఆమెకు ఓటేశారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని 237 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 13,11,751 ఓట్లు పోల్ కాగా 7,26,515 (55.38 శాతం) ఓటర్లు ఆమెను ఆదరించారు. 2014లో తన సమీప అభ్యర్థి బొడ్డు వెంకట రమణ చౌదరి(వైసీపీ)పై మాగంటి మురళీ మోహన్ (టీడీపీ) 1,67,434 ఓట్లతో విజయం సాధించారు. 2019లో మాగంటి రూప(టీడీపీ)పై మార్గాని భరత్ రామ్(వైసీపీ) 1,21,634 ఓట్లు సాధించారు. వాటన్నింటినీ పురందేశ్వరి తుడిచిపెట్టేశారు.సమీప ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై 2,39,139 ఓట్ల ఆధిక్యం సాధించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 1577 పోలింగ్ కేంద్రాలు ఉండగా అత్యధికంగా కొవ్వూరు నియోజకవర్గంలోని 171వ నెంబరు పోలింగ్ స్టేషన్‌లో 978 ఓట్లు పురందేశ్వరి సాధించారు.

రాజానగరం(216)

స్టేషన్	ఓట్లు
153	898
122	849
171	814
209	762
154	759

అనపర్తి(228)

స్టేషన్	ఓట్లు
166	780
204	740
27	710
53	697
115	691

రాజమండ్రి (237)

స్టేషన్	ఓట్లు
38	765
170	744
217	729
76	723
56	710

రూరల్ (267)

స్టేషన్	ఓట్లు
43	817
219	780
195	743
203	729
106	720

కొవ్వూరు(176)

స్టేషన్	ఓట్లు
171	978
99	878
112	821
148	818
062	805

నిడదవోలు (205)

స్టేషన్	ఓట్లు
135	839
164	794
128	786
77	777
6	776

గోపాలపురం(248)

స్టేషన్	ఓట్లు
203	768
61	717
153	692
152	690
17	653

శాసన సభ స్థానాల వారీగా

అసెంబ్లీ	డి.పురందేశ్వరి	జి.శ్రీనివాస్	వ్యత్యాసం
అనపర్తి	107752	77984	29768
రాజానగరం	97157	66977	30180
రాజమండ్రి	113284	52074	61210
రూరల్	117625	66556	51069
కొవ్వూరు	83627	61834	21793
నిడదవోలు	95597	69599	25998
గోపాలపురం	103599	88148	15541
పోస్టల్	7874	4204	3670
మొత్తం	7,26,515	4,87,376	2,39,139

పార్లమెంట్‌లో నోటాకు 24వేలుపైనే..

రాజమహేంద్రవరం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎంపీ స్థానంలో నోటాకు చాలా మంది ఓటేశారు. పురందేశ్వరితో సహా మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 7 అసెంబ్లీ స్థానాల్లోనూ నోటాకు ప్రతి స్థానంలో 2వేలకుపైనే ఓట్లు పడడం గమనార్హం. పోస్టల్ బ్యాలెట్‌లోనూ 133 మంది నోటాకు ఓటు వేశారు. అన్ని నియోజకవర్గాల్లో చూస్తే గోపాలపురం నియోజకవర్గంలో ఎక్కువ మంది నోటా మీట నొక్కారు.అనపర్తిలో 3453, రాజానగరం 4077, రాజమండ్రి సిటీ 1992, రూరల్ 2938, కొవ్వూరు 3012, నిడదవోలు 2782,గోపాలపురం 6048, పోస్టల్ బ్యాలెట్‌లో 133 ఓట్లు పోలయ్యాయి.12 మంది అభ్యర్థులు ఎవరూ నచ్చలేదని ఓటేయడం గమనార్హం.

ఇసుక దొంగలను.. పడతారా!?



- నిన్నటి వరకూ సాగిన ఇసుక అక్రమ దందా
- ఎక్కడికక్కడ కొండలుగా స్టాక్ పాయింట్లు
- ప్రభుత్వం మారడంతో ఆగిన ర్యాంపులు
- నిన్నటి వరకూ కన్నెత్తి చూడని అధికారులు
- నేడు ఏం చేస్తారో చూడాలి మరి

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

సుప్రీంకోర్టును ఆదేశించినా.. కలెక్టర్ తనిఖీలు చేసినా.. ఉన్నతాధికారులు హెచ్చరించినా ఎక్కడా ఇసుక తవ్వకాలు ఆగలేదు.. ఒక పక్క పోలింగ్ జరుగుతున్నా..కౌంటింగ్ జరుగుతున్నా ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోయాయి.. ఎటువంటి భయంలేకుండా తవ్వేశారు. కడియం మండలం బుర్రిలంకలో గోదావరి గట్టుకు చేర్చి ఇసుక కొండలు ఉన్నాయని ఆంధ్రజ్యోతి చెప్పినా పట్టించుకోలేదు.. ఎస్పీ కార్యాలయానికి అతి చేరువలో మరో ఇసుక కొండను పోగేసినా కన్నెత్తి చూడలేదు.. మాకేం భయం.. ఏమైనా ఉంటే అక్కడ తేల్చుకుంటాం అనేలా ఇసుకాసురులు రెచ్చిపోయారు.. ఉన్నతాధికారులు వంత పాడారు.. డ్రెడ్జింగ్ ముసుగులో సాగుతున్న అక్రమాలను ఆంధ్రజ్యోతి బయట పెట్టినా కనీసం కన్నెత్తి చూడలేదు. అయితే గురువారం చూస్తే అంతా సైలెంట్.. గోదారంతా ప్రశాంతంగా.. ఖాళీగా కనిపించింది.. ఐదేళ్ల తరువాత గోదారమ్మకు కాస్త ప్రశాంతత లభించింది. ఎందుకంటే ప్రభుత్వం మారడంతో ఇసుక అక్రమాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. తెలుగుదేశం-జనసేన- బీజేపీ కూటమి అఖండ విజయం సాధించడంతో ఇసుక దొంగలు పరారయ్యారు. ఇప్పటి వరకూ జిల్లాలోని ఇసుక పేరిట రూ. కోట్లు దోచుకున్న ఆర్‌కె అనే వ్యక్తి వదిలేసి వెళ్లిపోయాడు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రకరకాల పేర్లతో ఇసుక దోపిడీ చేస్తున్న సంగతి తెలిసిందే. గతంలోని కాంట్రాక్టు ముగిసిపోవడంతో గతేడాది మే నుంచి వైసీపీ నేతలు నేరుగా పాత కాంట్రాక్టు సంస్థ బిల్లులుతో దోపిడీ చేసిన సంగతి తెలిసిందే. ముందుగానే వైసీపీ పెద్దలకు రూ.కోట్లు ముట్టచెప్పి తర్వాత సబ్-లీజుదారులు ఇసుక అక్రమాలు కొనసాగించారు. హైకోర్టు ఆదేశించినా, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా, చివరకు సుప్రీంకోర్టు ఆగ్రహించినా కూడా ఇసుక అక్రమాలను అధికారులు అడ్డుకోలేకపోయారు. చివరకు తప్పుడు నివేదికలు కూడా ఇవ్వగలిగారు. వైసీపీ నేతలు అంతలా అధికార్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రతి సోమవారం నివేదిక ఇవ్వాలని జిల్లా కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించినా తూతూమంత్రంగా నివేదిక ఇచ్చారు.. ఇసుక అక్రమాలు జరగడంలేదని సాక్షాత్తు కలెక్టర్ నివేదిక ఇవ్వడం గమనార్హం. అధికారికంగా డ్రెడ్జింగ్ జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు చెప్పిన సంగతి తెలిసిందే. ఇవాళ అది కూడా ఆగిపోయింది. కొన్ని ఓపెన్ ర్యాంపులు ఆపారు. అయితే అధికారులు అసలు పట్టించుకోవాల్సిన అక్రమాలు చాలా ఉన్నాయి. ఇప్పటి వరకూ ఓపెన్ ర్యాంపుల్లో అక్రమంగా యంత్రాలతో తవ్వి అనేక చోట్ల ఇసుక స్టాక్‌పాయింట్లు పెట్టారు. గతంలో ఒక పద్ధతి ఉండేది. ప్రతి స్టాక్‌లో ఎంత ఇసుక ఉండేదనే లెక్క ఉండేది. ఇవాళ లెక్కాపత్రం లేదు. ఎప్పుడూ తాము ఈ ర్యాంపులకు అనుమతులు ఇవ్వలేదని, తమ వద్ద అటువంటి పత్రాలు కూడా ఏమీ లేవని మైన్స్ అధికారుల కథనం.కానీ ఈ స్టాక్ పాయింట్ల జోలికి పోరు. కనీసం తనిఖీ చేసి ఇది ఎవరిదో తేల్చవలసిన బాధ్యత, మైన్స్, ఇరిగేషన్, సెబ్, రెవెన్యూ,భూగర్భజలం, పోలీస్ వంటి అధికారులకు ఉంది. కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు. ఇరిగేషన్ అధికారులు మరీ దారుణం.అసలు కన్నెత్తి చూడడమే మానేశారు. గత ఐదేళ్లుగా మామూళ్ల మత్తులో జోగుతూ తిమింగళాల మాదిరిగా తయారయ్యారు. ప్రభుత్వం మారినా నేటికీ ఆ తీరు మార్చుకోలేదు.. అయితే ఇప్పటి వరకూ అబద్ధాలు ఆడిన అధికారులు కంగారు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం ఇవన్నీ ఆరా తీస్తే లెక్కలు ఎలా చెప్పాలని భయపడుతున్నారు. ఒక్క రికార్డులేదు. అధికారికంగా అనుమతులు లేవు. జిల్లాలో వేల కోట్ల ఇసుక ఆదాయం పక్కదారి పట్టేసింది.

ఇసుక కొండలు స్వాధీనం చేసుకుంటారా?

రాజమండ్రి, కొవ్వూరు డివిజన్లలో చాలా ఇసుక కొండలు ఉన్నాయి. సాక్షాత్తు ఎస్పీ కార్యాలయం పక్కనే ఒక ఇసుక కొండ ఉంది.. బుర్రిలంక ర్యాంపు వద్ద మరో ఇసుక కొండ ఉన్నట్టు సమాచారం.ఇలా ఎక్కడపడితే అక్కడ ఇసుక కొండలు పెట్టేశారు. ఆ ఇసుక ఎవరు తవ్వారో, వారికి ఎవరు అనుమతిచ్చారో, యంత్రాలతో ఎందుకు తవ్వారో, ఈస్టాక్‌లలో ఎంత ఇసుక ఉందో అధికారుల వద్ద లెక్కలు,ఆధారాలు లేవు. వాటిని అధికారులు ఎలా స్వాధీనం చేసుకుంటారో చూడాలి.నిన్నటి వరకూ వారి చుట్టూనే తిరిగిన అధికారులు ఇప్పుడేం చేస్తారో చూడాలి.ఇక ర్యాంపుల్లో ఉన్న యంత్రాల సంగతి తేల్చాల్సి ఉంది. గత ఐదేళ్లుగా నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతోనే ఎగుమతి దిగుమతులు చేస్తున్నారు.అయినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడైనా ర్యాంపుల్లో వదిలేసిన యంత్రాలపై అధికా రులు దృష్టి సారించాల్సి ఉంది. అంతే కాకుండా ఇష్టానుసారంగా తవ్వేసిన ఏటిగట్లను మూయించాల్సి ఉంది.



ప్రశంసాపత్రాలతో సెబ్ అధికారులు

తూర్పు సెబ్‌కి 4 పురస్కారాలు

ఉత్తమ దర్యాప్తు అధికారిగా సౌత్ ఇన్‌స్పెక్టర్‌గా హనుశ్రీ

రాజమహేంద్రవరం, జూన్ 6(ఆంధ్రజ్యోతి): స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) శాఖలో 2023 ఏడాదికి వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్రస్థాయిలో తూర్పుగోదావరికి 4 పురస్కారాలు దక్కాయి.రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిన తూర్పుగోదావరి తరపున జిల్లా జాయింట్ డైరెక్టర్ పిట్టా సోమశేఖర్ సెబ్ కమిషనర్ రవి ప్రకాశ్ చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్నారు. ఉత్తమ దర్యాప్తు కేటగిరీలో రాజమహేంద్రవరం సెబ్ సౌత్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హనుశ్రీ, రంగంపేట సెబ్ ఇన్‌స్పెక్టర్‌గా గతంలో పనిచేసిన వెంకటలక్ష్మి ఉత్తమ మహిళా ఆఫీసర్‌గా అవార్డులు దక్కించుకున్నారు. అన్ని విభాగాల్లో రాజమహేంద్రవరం సెబ్ నార్త్ స్టేషన్ రన్నరప్ నిలిచింది. ఎంపికైన వారికి కమిషనర్ రవిప్రకాశ్ విజయవాడలో గురువారం అవార్డులు అందజేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి గిడుగుకు 32,508 ఓట్లు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజుకు 32,508 ఓట్లు లభించాయి.గతం కంటే కాస్త మెరుగయ్యాయి.జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఆయనకు ఓట్లు పడ్డాయి. అనపర్తిలో 1976, రాజానగరంలో 3007,రాజమండ్రి సిటీలో 5936, రాజమండ్రి రూరల్‌లో 6719, కొవ్వూరులో 4,798,నిడదవోలులో 3717, గోపాలపురంలో 5288 ఓట్లు లభించాయి.జిల్లాలో మూడో స్థానం దక్కించుకున్నారు. గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి తమ పార్టీని ప్రజలు బాగా ఆదరిస్తారని, ఇప్పటికే తమకు అండగా ఉన్న ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజల ఆంకాంక్షల మేరకు అందరూ పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను గురువారం కలిసి ఇక్కడ పరిస్థితి వివరించానన్నారు.



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో గిడుగు రుద్రరాజు

పశుగ్రాసం దొరక్క మూగజీవాల విలవిల



గ్రామాలలో ఎండుగడ్డికి ఎన్ని కష్టాలో..

అల్లాడుతున్న పశువులు

కొండెక్కిన గడ్డి ధరలు

ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు



సామర్లకోట, జూన్ 6: పశుగ్రాసం దొరక్క మూగజీవాల డొక్కలు ఎండుతున్నాయి. ఎండలు ముదరడంతో పచ్చగడ్డి కరువైంది. ప్రత్యామ్నాయమైన వరిగడ్డి ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో సరైన పోషణ లేక పాల దిగుబడి తగ్గి పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో పరిస్థితి మరీ దారుణంగా మారింది. కొండలు, గుట్టలు, గరువులు వంటి బీడు భూములలో మేత దొరకక పశువులు అల్లాడుతున్నాయి. తప్పని పరిస్థితుల్లో పశు పోషకులు దూరాభారమైనా మాగాణీ ప్రాంతాలకు వెళ్లి ఎండుగడ్డిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. గత పాలకుల హయాంలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసి అటు రైతులకు, ఇటు పశు పోషకులకు గ్రాసం కొరత లేకుండా ముందుచూపుగా వ్యవహరించిందన్న పేరుందని పలువురు రైతులు చెబుతున్నారు. అంతే కాదు అప్పట్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి పొరుగు రాష్ట్రాలకు సామర్లకోట, బిక్కవోలు రైల్వే గూడ్స్ యార్డుల ద్వారా ఎండుగడ్డిని సరఫరా చేసిన ఖ్యాతి అప్పటి టీడీపీ ప్రభుత్వంలో ఉందని పలువురు పశు పోషకులు నాటి మంచి రోజులను గుర్తు చేసుకోవడం గమనార్హం. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఆ దిశలో చేసిన దాఖలాలు లేవు. దీంతో ఎండుగడ్డికి గడ్డు పరిస్థితి నెలకొంది.

అధిక ధరలకు వరిగడ్డి

ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ట్రాక్టర్లలో వరిగడ్డిని సామర్లకోట తదితర ప్రాంతాలకు తెచ్చి ట్రాక్టర్ వరిగడ్డి రూ. 13 వేల నుంచి రూ. 15 వేల వరకూ ధరలు నిర్ణయించడంతో రైతులు అధిక ధరలతో కొనుగోలు చేసుకోలేక గగ్గోలు పెడుతున్నారు. అధికారులు ధరలను నియంత్రించకుండా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు రైతుల నుంచి వినవస్తున్నాయి. ఇతర జిల్లాల నుంచి సైతం లారీలలో వరిగడ్డిని తెచ్చి లారీ వరిగడ్డిని రూ. 18 వేల నుంచి రూ. 20 వేల వరకూ విక్రయిస్తున్నారు. సామర్లకోట, పెద్దాపురం, కిర్లంపూడి, పెదపూడి తదితర ప్రాంతాలలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండడంతో పశుపోషకులు, రైతులు వరిగడ్డిని కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తిని కనబరుస్తూ వరిగడ్డి ట్రాక్టర్ల కోసం గాలింపు చర్యలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ వరిగడ్డికి కనీసం రూ. 500 కూడా తగ్గించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మేత కోసం ఉదయం నుంచీ సాయంత్రం వరకూ పొలాల వెంబడి తిరిగినా మూగజీవాలకు సరిగ్గా మేత దొరకడం లేదని దీంతో బక్కచిక్కి పశువులు అల్లాడిపోతున్నాయని పశు పోషకులు అంటున్నారు. రాయితీలపై పశు పోషకులకు గత ప్రభుత్వ హయాంలో పశుగ్రాసం రైతులకు సరఫరా చేసేవారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వంలో పశుగ్రాసం రైతులకు రాయితీలపై సరఫరా చేసిన దాఖలాలు లేవని పలువురు పశు పోషకులు వాపోతున్నారు. ప్రభుత్వం మూగజీవాల పశుగ్రాసం విషయంలో ఎటువంటి పురోభివృద్ధి లేకపోవడం అత్యంత విచారకరం అని పలువురు ఆరోపిస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన ధరకే పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. వరి గడ్డి అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నా అధిక ధరలను నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో పశు సంపదను కాపాడేందుకు ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన రాయితీపై పశుగ్రాసాన్ని అందజేయాలని పలువురు పశు పోషకులు కోరుతున్నారు.

జీఎస్ఎల్‌లో నేడు, రేపు యుక్త శస్త్ర చికిత్స కోర్సుపై వర్క్‌షాప్

రాజానగరం, జూన్ 6: భారతదేశంలోనే తొలిసారిగా రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో యుక్త శస్త్ర చికిత్స (ఫండమెంట్ యూస్ ఆఫ్ సర్జికల్ ఎనర్జీ(ఫ్యూజ్) కోర్సుపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు జీఎస్ఎల్ మెడికల్ కళాశాల సర్జన్ ప్రొఫెసర్, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గన్ని భాస్కరరావు గురువారం తెలిపారు. అమెరికన్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్, ఎండోస్కోపిక్ సర్జన్స్ సొసైటీ (ఎస్ఏజీఈఎస్), యూఎస్ఏ ద్వారా ఆమోదించబడిన ఈ ప్రాథమిక కోర్సుకు లైఫ్ టైమ్ సర్టిఫికెట్ అందిస్తుందని చెప్పారు. ఇది అన్ని విభాగాల సర్జన్లకు, సర్జరీ పీజీ విద్యార్థులకు ఒక ముఖ్యమైన విద్యా అవకాశమని అన్నారు. ఈ నెల 7,8 తేదీల్లో జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఫ్యూజ్ కోర్సు, శస్త్ర చికిత్సలో ఎనర్జీ ఆధారిత పరికరాల సురక్షిత వినియోగంపై ఐదుగురు అమెరికన్ సర్జన్లు సమగ్ర శిక్షణ అందిస్తారన్నారు. శిక్షణ పొందిన వారు ఎలక్ట్రో సర్జరీ ప్రాథమిక అంశాలు, ఆపరేటింగ్ రూమ్ అగ్ని ప్రమాదాలు వంటి ప్రతికూల సంఘటనలకు అవకాశాలు, నివారించే పద్ధతులు, వివిధ శస్త్ర చికిత్స విభాగాల్లో ఉపయోగించే ఎనర్జీ పరికరాలు గురించి సమగ్ర అవగాహన పొందుతారని చెప్పారు. ఇది భారతదేశంలో శస్త్ర చికిత్స విద్యలో ఒక ముఖ్యమైన పురోగతిగా నిలుస్తుందన్నారు. దీనిలో పాల్గొనే వారికి శస్త్ర చికిత్సలో ఎనర్జీ పరికరాల సురక్షిత వినియోగంపై తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి అవకాశం లభిస్తుందని, అలాగే రోగుల ఫలితాలు, శస్త్ర చికిత్స రంగాన్ని అభివృద్ధి చేస్తుందని డాక్టర్ భాస్కరరావు వివరించారు. మరిన్ని వివరాలు, నమోదు కోసం డాక్టర్ సమీర్ రంజన్‌నాయక్ 95505 21218; డాక్టర్ అన్నపూర్ణ 98854 46606, డాక్టర్ ఆనంద్ 89390 63510 నెంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

బిల్లు కలెక్టర్‌పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి



చెల్లాచెదురుగా కుర్చీలు

సర్పవరం జంక్షన్, జూన్ 6: కాకినాడ రూరల్ సర్పవరం గ్రామ సచివాలయంలో ఆగంతకులు కర్రలతో వచ్చి బిల్లు కలెక్టర్‌పై దాడి చేయడమే కాకుండా ఆఫీసులో ఫర్నీచర్, ధ్వంసం చేస్తూ తీవ్ర భయాందోళన సృష్టించారు. సచివాలయం-1లో బిల్లు కలెక్టర్‌గా శేషగోపాల్ విధి నిర్వహణలో ఉండగా మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఆఫీసులోకి చొరబడ్డారు. వచ్చీ రాగానే ఎదురుగా ఉన్న బిల్లు కలెక్టర్ శేషగోపాల్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడి పిడిగుద్దులు కురిపించారు. మరో వ్యక్తి కుర్చీలు విరగ్గొట్టి ఫర్నీచర్ ధ్వంసం చేశాడు. మూడో వ్యక్తి బయట నిలబడి ఈ తతంగం మొత్తం వీడియో తీస్తున్నాడు. ఏం జరిగిందో తేరుకునేలోగా దాడి చేశారు. అక్కడే ఉన్న గ్రామ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి, సచివాలయం, శానిటేషన్ సిబ్బంది అడ్డుకోబోగా వీరిపై తిరగబడి కర్రలతో కొట్టేందుకు ప్రయత్నించారు. వీడియో తీయబోయిన సిబ్బందిని బెదిరించి పరారయ్యారు. బిల్లు కలెక్టర్ శేషు కుమార్ తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారంటూ సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడి చేసిన వారు ఎవరో, ఎందుకు చేశారో వివరాలు తెలియవని, వీరిని చూస్తే గుర్తుపట్టగలమని గ్రామ కార్యదర్శి సత్యనారాయణమూర్తి, బాధితుడు శేషగోపాల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి రాగా ఆగంతకులు అప్పటికే పరారయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్పవరం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సర్పవరం ఎస్‌హెచ్‌వో వైఆర్‌కే శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

లోవ హుండీ ఆదాయం రూ.35.22 లక్షలు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

తునిరూరల్, జూన్ 6: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో హుండీల లెక్కింపు గురువారం చేపట్టారు. ఈ లెక్కింపునకు దేవదాయ ధర్మదాయ శాఖ నుంచి ప్రత్యేకాధికారి పి.నారాయణ మూర్తి హాజరుకాగా ఆలయ సిబ్బంది హుండీలు తెరిచి లెక్కింపులు చేపట్టారు. 42 రోజులకుగాను రూ.35,22,980 లక్షలు ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాథరాజు తెలిపారు. ఈ లెక్కింపును జిల్లా సహాయ కమిషనర్ జె.సత్యనారాయణ, గ్రేడ్-2 కార్యనిర్వహణాధికారి కేవీ సురేష్‌లు పర్యవేక్షించారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



గొల్లప్రోలు రూరల్, జూన్ 6: గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో పిడుగుపాటుకు వ్యక్తి మరణించగా పోలీసులు గురువారం గుర్తించారు. గ్రామానికి చెందిన పోసిన వీరవెంకట సత్యనారాయణ(34) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఖాళీ సమయాల్లో పశువులను మేపుతూ ఉంటారు. బుధవారం సాయంత్రం అదే మాదిరిగా రెండు గేదెలను మేపేందుకు వెళ్లాడు. రాత్రయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు, కుటుంబసభ్యులు వెతకడం ప్రారంభించారు. ఊరి చివరి చెరువు వద్ద విగత జీవిగా పడి ఉన్న సత్యనారాయణను బంధువులు, పోలీసులు గుర్తించారు. పిడుగుపాటుకు గురై మరణించినట్లు నిర్ధారించారు. గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సత్యనారాయణకు వివాహం కాలేదు. ఇతనికి తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.

ఆందోళనలో 'షెకావత్' బృందం

వైసీపీతో అంటకాగి సాగించిన అక్రమాలకు మూల్యం తప్పదన్న వేదన

ఇప్పటికే ప్రభుత్వం వద్ద నివేదికలకు అడ్డు నిలిచే వారి కోసం గాలింపు

క్రమశిక్షణా చర్యలకు గురైన వారు పెదవి విప్పకుండా జాగ్రత్తలు

(ఆంధ్రజ్యోతి-నిఘా విభాగం)

మారేడుమిల్లి అడవుల్ని అడ్డాగా చేసుకుని వైసీపీతో అంటకాగిన షెకావత్ బృందం, వీరికి అండగా నిలిచిన మరికొందరు కేంద్ర సర్వీసుల అధికారులు రాష్ట్రంలో పాలన మారడంతో తమకు గడ్డు రోజులు వచ్చాయన్న ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో తాము సాగించిన అక్రమాలపై ఇప్పటికే ప్రభుత్వం వద్ద నివేదికలు పెండింగ్‌లో ఉండటం, ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వంలో రాజకీయ పెద్దలు ఎవరూ లేకపోవడం, ఎన్నికలు అయ్యాక తిరిగి తమ పెద్దలే అధికారంలోకి వస్తారన్న ధీమాలో ఉన్న షెకావత్ తరహా అధికారులు, వారి బృందాలు తాజా పరిణామాలతో విస్మయానికి గురయ్యారు. చిత్తూరు జిల్లాకు చెందిన అటవీశాఖలో కీలకంగా ఉన్న వైసీపీ ప్రజాప్రతినిధి అండతోనే స్థానిక నేతల నుంచి ఇబ్బందులు లేకుండా చేసుకుని ఇంతకాలం చక్రం తిప్పిన ఈ అధికారులు కొత్త ప్రభుత్వంతో తమకు గడ్డురోజులు వచ్చి మూల్యం చెల్లించుకోక తప్పదన్న ఆవేదనకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టా భూముల్లో విలువైన కలప సంపదను సులభంగా పట్టుకుపోవడంతో పాటు, అటవీ శాఖకు చెందిన టేకు ప్లాంటేషన్లపై కూడా ఈ అక్రమార్కుల కళ్లు పడ్డాయి. ఇందుకు మారేడుమిల్లి అటవీ రేంజ్‌ను ఎంచుకున్నారు. ఈ రేంజ్ పరిధిలో 1963 కాలం నుంచి ఉన్న పురాతన టేకు ప్లాంటేషన్లు ఉండటంతో, ఇక్కడ ఏం చేసినా బయటపడే అవకాశాలు ఉండవన్న ధీమాతో వందలాదిగా టేకు చెట్లను నరికేశారు. కొన్ని తరలించుకుపోగా, కొన్నిటిని అక్కడే వదిలేశారు. ఈ బాగోతం మీడియాలో వెలుగు చూడటంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపించి నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. నివేదికలపై చర్యలు తీసుకునే సమయానికి రాజకీయ పాలన లేకపోయినా, దానిపై చర్యలను తమ ప్రభుత్వం వచ్చాక చూసుకోవచ్చన్న ధీమాతో కోల్డ్‌స్టోరేజ్‌లో పెట్టేలా మాత్రం చేసుకోగలిగారు. అయితే తీరా తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వం రాకపోవడంతో ఏం జరుగుతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా షెకావత్ మాటలు నమ్మి ఆయనకు అనుకూలంగా వ్యవహరించి, ఆయన భరోసాతో అడవిలో జరిగిన నష్టానికి బాధ్యులుగా తెరకెక్కి, క్రమశిక్షణా చర్యలకు గురైన వారికి భరోసా సన్నగిల్లుతోంది. ఈ పరిస్థితుల్లో వారు అభద్రతకు గురై తమ ఉద్యోగాలను నిలుపుకునే లక్ష్యంతో మారేడుమిల్లి అడవిలో జరిగిన బాగోతంలో వారు అప్రోవర్లుగా మారిపోతే జరిగే పరిణామాలు ఎటు దారి తీస్తాయోనన్న ఆందోళన కూడా వారిని వెంటాడుతోంది. దీంతో వారు పెదవి విప్పకుండా మరింత భరోసా కల్పిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారిని కాపాడే దిశగా కొత్త ప్రభుత్వంలో సరైన వారి కోసం ఈ బృందం అధికారులు అన్వేషిస్తున్నారు.

సచివాలయం నుంచి మెటీరియల్ తరలింపు

చీకట్లో సచివాలయ భవన మెటీరియల్ తరలించిన వైసీపీ నాయకుడు

మెటీరియల్‌ను తరలిస్తున్న రేషన్ వాహనాన్ని అడ్డుకున్న జన సైనికులు



వాహనాన్ని అడ్డుకున్న దృశ్యం

కరప, జూన్ 6: కరప-పేపకాయపాలెం రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఒక సచివాలయ భవనం నుంచి స్థానిక వైసీపీ నాయకుడు మెటీరియల్ తరలించడం వివాదాస్పదమయ్యింది. గురువారం సాయంత్రం చీకటి పడ్డాక రేషన్ వాహనంపై గుట్టుచప్పుడు కాకుండా ఈ మెటీరియల్ పట్టుకెళ్లిపోతుండగా పలువురు జనసైనికులు అడ్డుకున్నారు. స్థానిక సూర్యవరహ లేఅవుట్ ఎదురుగా సచివాలయం-2 భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. గుత్తేదారుడైన స్థానిక వైసీపీ నాయకుడు భవనంలో ఉంచిన పలు రెడీమేడ్ కిటికీలు, ఫ్రేమ్‌లను రేషన్ వాహనంలోకి ఎక్కించి తరలించుకుపోయాడు. మరో ట్రిప్పు తరలిస్తుండగా అనుమానం వచ్చిన జనసేన కార్యకర్తలు వాహనాన్ని అడ్డుకుని పంచాయతీ కార్యదర్శికి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారులెవరూ లేకుండా చీకట్లో మెటీరియల్‌ను ఎందుకు పట్టుకెళుతున్నారని, రేషన్ సరుకులకు వినియోగించాల్సిన వాహనంలో తరలించే అధికారం మీకెవరిచ్చారని జనసైనికులు యాళ్ల పండు, పేపకాయల అంజి, కళిలింక సతీష్ తదితరులు ప్రశ్నించారు. వాహనంలో ఎక్కించిన సరుకును దింపించి భవనంలో పెట్టించారు. ముందు పట్టుకెళ్లిన సరుకును కూడా తీసుకువచ్చి ఇక్కడ పెట్టాలని, పాడైపోతాయనే ఉద్దేశమే ఉంటే అధికారుల సమక్షంలో రేపు తీసుకెళ్లాలని జనసైనికులు పట్టుబట్టారు. దీంతో చేసేదిలేక కాంట్రాక్టర్ అనుచరుడు, రేషన్ వాహనం డ్రైవర్ అక్కడ నుంచి వెనుదిరిగారు. పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ ఘటనాస్థలికి చేరుకుని పీవీసీ కిటికీలు, ఫ్రేమ్‌లు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఈ సామగ్రిని తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అడ్వెంచర్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సర్పవరం జంక్షన్, జూన్ 6: భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 2023 ఏడాదికి టెన్జింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్రాజ్ సీఈవో ఏపీఎస్ఎన్ మూర్తి ఓ ప్రకటనలో కోరారు. 2021 నుంచి 2023 సంవత్సరాల్లో భూమి, సముద్రం, గాలిపై సాహస కార్యక్రమాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుకు అర్హులన్నారు. అవార్డు గ్రహీతలకు టెన్జింగ్ నార్గే సంస్థ విగ్రహంతో పాటు ప్రశంసా పత్రం, రూ.15 లక్షల నగదు బహుమతి అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోపు జిఇఐఐఆర్‌ఓీటఝటఔౌ.జీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని కోరారు. సాహస కృత్యాల వివరాలతో ఈనెల 10వ తేదీ లోపు సెట్రాజ్ రమణయ్యపేట జిల్లా యువజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని, వీరి అర్హతలను పరిశీలించిన అనంతరం ఏపీ ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు చెప్పారు. వివరాల కోసం సెట్రాజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

టీటీ ర్యాంకింగ్ పోటీలు

పెద్దాపురం, జూన్ 6 : స్థానిక శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో ఈనెల 8 నుంచి రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈనెల 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఏపీటీటీఏలో నమోదైన క్రీడాకారులు మాత్రమే ఈ ర్యాంకింగ్ పోటీలకు అర్హులన్నారు. ఈ పోటీలు మెన్, ఉమెన్, బాలుర విభాగాల్లో ఉంటాయన్నారు. బాలుర విభాగంలో అండర్ 19, 17, 15, 13, 11తో పాటు, మహిళ, బాలికల విభాగంలో అండర్ 19, 17, 15, 13, 11 డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో జరుగుతాయన్నారు.

మల్లాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు



పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న మల్లాడి కృష్ణారావు

యానాం, జూన్ 6: పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 61వ పుట్టినరోజును స్థానిక యర్రా గార్డెన్స్‌లో మల్లాడి అభిమాన సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, హోం మంత్రి నమశ్శివాయ, ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ, స్పీకర్ సెల్వం, పలువురు పుదుచ్చేరి ఎమ్మెల్యేలు యానాం వచ్చారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన దాట్ల సుబ్బరాజు (ముమ్మిడివరం), పంతం నానాజీ (కాకినాడ రూరల్), రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్‌చంద్రబోస్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి సమక్షంలో మల్లాడి భారీ కేక్ కట్ చేశారు. మల్లాడి స్వగృహంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రవచనం అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు మల్లాడి దంపతులను ఆశీర్వదించారు. వందలాదిగా అభిమానులు మల్లాడికి గజమాలలు వేసి పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమల మొక్కు తీర్చుకున్న యువకులు



మొక్కు తీర్చుకున్న యువకులు

మండపేట, జూన్ 6: రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు సీఎం కావాలని, మండపేట ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు నాలుగోసారి గెలుపొందాలని కోరుతూ మండలంలోని ద్వారపూడికి చెందిన నలుగురు యువకులు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు. కోరిక నెరవేరడంతో టీడీపీ కార్యకర్తలు తాణంకి చంద్రశేఖర్, శివ, వెన్నెల ప్రసాద్, బీజేపీ నాయకుడు కంకటాల మురళీకృష్ణ మెట్ల మార్గంలో నడుచుకుంటూ తిరుమల వెళ్లి గురువారం శ్రీవారికి మొక్కు తీర్చుకున్నారు. స్వామి దయతోనే రాష్ట్రంలో అరాచక పాలన అంతమైందన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సారథ్యంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మండపేట ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన జోగేశ్వరరావుకు మంత్రివర్గంలో చోటు దక్కాలని కోరుకున్నామని చెప్పారు.

శనేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

అమావాస్య సందర్భంగా తైలాభిషేకాలు



తైలాభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తపేట, జూన్ 6: కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి శనేశ్వర (మందేశ్వర) స్వామి వారి ఆలయంలో గురువారం అమావాస్యను పురస్కరించుకుని తైలాభిషేకాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి సర్వదర్శనానికి, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తైలాభిషేకాల ద్వారా రూ.1,33,075 ఆదాయం వచ్చింది. అన్నదాన పథకానికి పట్టిసీమకు చెందిన సత్యనారాయణగుప్తా రూ.10,120 విరాళం ఇచ్చినట్టు ఆలయ సహాయ కమిషనరు, ఈవో కె.విజయలక్ష్మి తెలిపారు.

9 పరిశోధనా ప్రాజెక్టులకు నిధుల విడుదల

జేఎన్టీయూకే, జూన్ 6: రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) 2.0లో భాగంగా కాకినాడ జేఎన్టీయూకే విశ్వవిద్యాలయానికి 9 పరిశోధనా ప్రాజెక్టులకు నిధులు విడుదలైనట్లు జేఎన్టీయూకే ఉప కులపతి జీవీఆర్ ప్రసాదరాజు తెలిపారు. వర్సిటీలో పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా రీసెర్చ్ ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయన్నారు. వర్సిటీలోని సెనేట్ హాల్లో గురువారం నిర్వహించిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర రూసా ప్రాజెక్టు డైరెక్టరేట్‌కు జేఎన్టీయూకే ద్వారా రూ.93 లక్షల విలువైన 9 పరిశోధనా ప్రాజెక్టులకు వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్) నివేదించగా పరిశోధన, ఆవిష్కరణ, నాణ్యతా మెరుగుదలకు మొదటి విడతలో భాగంగా రూ.40,92,000 నిధులు విడుదల కాగా ఇది మంజూరైన మొత్తంలో 44 శాతం నిధులుగా పేర్కొన్నారు. రీసెర్చ్ ఇన్నోవేషన్ ప్రాజెక్టులకు సంబంధించి వర్సిటీకి మంజూరైన ప్రాజెక్టులకు ప్రసాదరాజు, శ్రీనివాసులు, బీటీ కృష్ణ, పద్మప్రియ, శ్రీనివాసరావు, స్వామినాయుడు, వకుళ, నీలిమాదేవీ, జయప్రసాద్ తదితరులు 9 పరిశోధనా ప్రాజెక్టులకు ప్రధాన పరిశోధకులుగా వ్యవహరిస్తారని రూసా సమన్వయకర్త స్వరూపారాణి తెలిపారు. రెండేళ్ల ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు చెప్పారు.

భక్తిభావంతో ముందుకు సాగాలి

టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు అధికారి ఆనందతీర్థాచార్యులు

ఆలమూరు, జూన్ 6: ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ముందుకు సాగితే ముక్తిమార్గం లభిస్తుందని టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు అధికారి ఆనందతీర్థాచార్యులు అన్నారు. మండలంలోని గుమ్మిలేరులో దాస సాహిత్య భక్తి మండలి శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాస సాహిత్యంతో పురందరదాసు సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా ఎన్నో గొప్ప గీతాలను రచించారని, వాటిని ఆలపించే భాగ్యం మనకి దక్కిందని చెప్పారు. భక్తి మండలి సభ్యులు గీతాలను ఆలపించే విధానం, భక్తిభావంతో ఏ విధంగా మెలగాలి అన్న విషయాలను ఆనందతీర్థాచార్యులు వివరించారు. ఆలమూరు అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకుడు పి.ముకుందేశ్వరస్వామి, గుమ్మిలేరు గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో వేంకటేశ్వరస్వామి గీతాలను ఆలపిస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు.

16న తిరుపతిలో కవితోత్సవం

అంతర్వేది, జూన్ 6: తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఈ నెల 16న అంతర్జాతీయ సాహితీ సంస్థ, శ్రీశ్రీ కళా వేదిక డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్-కల్చరల్ ఎఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో కవితోత్సవం పేరిట జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ పేర్కొన్నారు. 165 మంది కవులు పాల్గొంటారన్నారు.

కౌలు రైతులపై చిన్నచూపు



ప్రభుత్వ పథకాలకు దూరంగా..

సాయం అందక రైతుల ఇబ్బందులు

సామర్లకోట, జూన్ 6: భూయజమానులకు పట్టం కడుతూ పాలకవర్గాలు కౌలు రైతులను మాత్రం చిన్నచూపు చూస్తున్నాయి. రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసేందుకు పలు దఫాలు ప్రకటనలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఆ పథకాలను కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలని వినతులు కౌలు రైతుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. సాగుకోసం పలువురు కౌలు రైతులు బ్యాంకుల్లో వడ్డీలకు అప్పులు తెచ్చి అవస్థలు పడుతున్నారు. అయితే వారికి రుణమాఫీ అమలుపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధిక వడ్డీలతో కుదేలు..

రాష్ట్రంలో కౌలు రైతుల రక్షణ చట్టం ప్రకారం కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు పొందే హక్కు కలిగి ఉన్నారు. కాగా ఏ బ్యాంకులూ రుణాలు కౌలు రైతులకు ఇచ్చేందుకు ముందుకు రాకపోగా కౌలు రైతుల యోగక్షేమాలు చూసే వ్యవసాయాధికారులు సైతం క్షేత్రస్థాయిలో ఎటువంటి సాయం అందివ్వకపోవడంతో కౌలు రైతులు రుణాలు పొందలేని దుస్థితి ప్రతీ సీజన్‌లోనూ వెన్నాడుతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందకపోవడంతో అధిక వడ్డీలకు నగదు తీసుకుని పంట సాగు చేస్తున్నారు. తీరా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయి పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక దిక్కుతోచని స్థితిలో కౌలు రైతులు తలలు పట్టుకుంటున్నారు.

భూ యజమానులకే అందలం

ప్రభుత్వం ఇప్పటివరకూ కౌలు రైతులను గుర్తించకపోవడంతో వ్యవసాయపరంగా అనేక పథకాలకు వారు దూరమవుతున్నారు. రైతుబంధు పథకం భూమి ఉన్న రైతులకే ప్రభుత్వం ఇస్తుండడంతో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. భూమి ఉన్న రైతులకు రైతుబంధుతో పాటు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు మాఫీ చేస్తున్నారు. భూమి దున్నే కౌలు రైతులకు ఆదరణ లేకపోవడం, కౌలు కూడా రెట్టింపులు కావడంతో వారి పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం కౌలు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కౌలు రైతులకు రుణాలు అందజేయాలని కౌలు రైతులు కోరుతున్నారు. ఇక నుంచి ప్రభుత్వం కౌలు రైతులకు అందజేస్తున్న సీసీఆర్‌సీ కార్డుల ద్వారా పంట రుణాలను అందజేయాలని, రుణమాఫీలో కౌలు రైతులను పరిగణనలోకి తీసుకోవాలని పలువురు కౌలు రైతులు వేడుకుంటున్నారు.

రైతు బీమా వర్తింపజేయాలి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. కౌలు రైతులకు రుణాలు అందించాలి. రైతు బీమా అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కౌలు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.

తలారి పోతురాజు, కౌలు రైతు, హుస్సేన్‌పురం, సామర్లకోట మండలం

ఏజెన్సీ సమాచారం


ఈదురుగాలులతో భారీ వర్షం


పడిపోయిన విద్యుత్ స్తంభం

ఎటపాక, జూన్ 6: ఏజెన్సీలోని ఎటపాక మండలంలో అనేక ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి వృక్షాలు, విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. ప్రధానంగా సీతాపురం, కృష్ణవరం, నందిగామ, అచ్యుతాపురం, నల్లకుంట తదితర గ్రామాల్లో వృక్షాలు విరిగిపడ్డాయి. కొన్ని చోట్ల విద్యుత్ వైర్లపై కొమ్మలు విరిగిపడ్డాయి. అనేక గ్రామాల్లో కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అయితే విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వైర్లపై పడిన చోట్ల వృక్షాలను తొలగించేందుకు సత్వర చర్యలు తీసుకున్నారు.

పిడుగు పడి సామగ్రి ధ్వంసం


చెట్టు మీద పడిన పిడుగు


ధ్వంసమైన సామగ్రి

వై.రామవరం, జూన్ 6: అల్లూరి జిల్లా వై.రామవరం మండల కేంద్రంలో ఓ ఇంటి పక్కన ఉన్న చింతచెట్టుపై పిడుగు పడడంతో ఆ ఇంట్లో ఎలక్ట్రికల్ సామాన్లు ధ్వంసమయ్యాయి. ఇంట్లో ఉన్న తల్లీ, ఏడాది వయస్సు ఉన్న చంటిబిడ్డకు ప్రాణాపాయం తప్పింది. గ్రామంలో కూరగాయల వ్యాపారి రోలుపల్లి లక్ష్మణ్(బుజ్జి) ఇంటి వద్ద ఉన్న చింతచెట్టుపై గురువారం కురిసిన వర్షం ప్రభావానికి పిడుగు పడింది. ఆ పిడుగు ధాటికి ఆ ఇంట్లో ఎలక్ట్రికల్ సామాన్లు ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో అతని భార్య సీత, ఏడాది వయస్సు ఉన్న చంటిపాపతో ఉండడంతో వారు ఉన్న గదిలో కూడా కరెంటు బోర్డు ఊడిపడింది. పిడుగు శబ్దానికి భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. పెనుప్రమాదం తప్పిందని వారు ఊపిరిపీల్చుకున్నారు. రూ.లక్షకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. స్థానిక వీఆర్వో కాంతమ్మ వివరాలు నమోదు చేసుకున్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న నాయకులు

దేవీపట్నం, జూన్ 6: రాష్ట్రంలో కూటమి విజయాన్ని పురస్కరించుకుని దేవీపట్నం మండలం ఇందుకూరు-1 ఏనుగులగూడెం ఆర్అండ్ఆర్ కాలనీలో దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాజామణి, నాయకులు మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యేగా మిరియాల శిరీషాదేవి ఎన్నికవడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్‌బాబాగౌడ్, నాయకులు నగేష్, బాబూరావు, చంటి, ముచ్చు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, లంక హరిబాబు, కారం పోశమ్మ, సత్యనారాయణ, కనకం, పెదసుబ్బారావు, చినసుబ్బారావు, సింహాద్రి, అంజిరెడ్డి, రేలంగి రాంబాబు, కట్టమూరి వీరబాబు పాల్గొన్నారు.

టేకుబాకలో కూటమి వేడుకలు


సంబరాలు చేసుకుంటున్న నాయకులు

కూనవరం, జూన్ 6: రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ఘన విజయం సాధించడంతో మండలంలోని టేకుబాక గ్రామంలో కూటమి కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుబాక నుంచి దూగుట్ట వరకు ర్యాలీ చేపట్టారు. టీడీపీ కార్యకర్తలు మాట్లాడుతూ కూటమి విజయంలో కీలకపాత్ర పోషించిన జనసేన, బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, బట్టు భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

'ప్రభుత్వానికి సహకరిస్తాం'

కూనవరం, జూన్ 6: ఆంధ్రప్రదేశ్‌లో ఘన విజయం సాధించిన కూటమికి తన వంతుగా ప్రభుత్వానికి సహకారమందిస్తామని ఏపీ గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు అన్నారు. కార్మికులు, ఉద్యోగుల ఆదరణతో అధికారంలోకి వచ్చిన కూటమికి ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఐదేళ్లలో మంచి పాలన అందిస్తామన్నారు.

ఘనంగా పల్ల వెంకన్న జయంతి


విగ్రహం వద్ద పల్ల వెంకన్నకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కడియం, జూన్ 6: నర్సరీ రంగంలో పేరు పొందిన దివంగత పల్ల వెంకన్న 88వ జయంతి కార్యక్రమం కడియపులంక గ్రామంలోని ఆయన విగ్రహం వద్ద గురువారం జరిగింది. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 9 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణను సత్కరించారు. వేమగిరి బుద్ధ విహార్‌కు మైకుసెట్‌ను అందజేశారు. పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పల్ల సత్యనారాయణమూర్తి, సుబ్రహ్మణ్యం, గణపతి, పాటంశెట్టి చక్రవర్తి, వెంకటేష్, వినయ్, డీవైఈవో నారాయణ, సర్పంచ్-ఇన్‌చార్జి పాటంశెట్టి రాంజీ, మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పంతం గణపతి, నర్సరీ సంఘం అధ్యక్షుడు మల్లు పోలరాజు, ఎంతఊవోలు మణికుమార్, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లోకేశ్‌ను కలిసిన ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6: రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన ఆదిరెడ్డి శ్రీనివాస్ గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా లోకేశ్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ప్రతిమను లోకేశ్‌కు వాసు అందించారు. ఈ సందర్భంగా వాసును అభినందించారు.

పింఛన్లు.. తగ్గించేన్



4 వేల పింఛనుదారులు ఏమయ్యారు?

» ఆరు నెలలుగా తగ్గింపు
» జాబితా నుంచి తొలగింపు
» 22 మండలాల్లో బాధితులు
» అత్యధికంగా రాజమండ్రిలో 452
» పింఛను అందక లబోదిబో
» అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
» వచ్చే ప్రభుత్వం చూడాలని వేడుకోలు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

వృద్ధుల పింఛన్లు గాలిలో కలిసిపోయాయి.. చిన్న చిన్న కారణాలతో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 4 వేల మందికి పింఛన్లు నిలుపుదల చేశారు. దీంతో పింఛను లబ్ధిదారులు ఏం జరిగిందో తెలియక నేటికీ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. జనవరి నుంచి చూస్తే జూన్ 1కి వచ్చే సరికి జిల్లాలో సుమారు 4వేల పింఛన్లు లెక్కల్లోలేకుండా పోయాయి. జగన్ ఏ పని చేసినా ఆ లెక్కలో పక్కాగా మోసం, కుట్ర దాగి ఉంటుందనే వాస్తవానికి పింఛన్ల లబ్ధిదారుల సంఖ్యే నిదర్శనం. పింఛను స్వల్ప మొత్తంలో పెంపుదల చేసి ఆ మేరకు లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చారు. పింఛను పెంపుదల చేసిన జనవరి నుంచీ చూస్తే జూన్ 1కి వచ్చే సరికి జిల్లాలో 4 వేల పింఛన్లు 'ఫ్యాను గాలి'లో కలిసిపోయాయి. అంత పెద్ద మొత్తంలో పింఛనుదారుల సంఖ్యలో ఎందుకు కోత పడిందనే ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతి మండలం లోనూ పింఛన్లు రద్దు చేశారు. అత్యధికంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 452, రూరల్‌లో 249 మంది పింఛను ఎగిరిపోయింది. మొత్తం 22మండలాల్లో 3391 మంది లబ్ధిదారులను పింఛన్ల జాబితా నుంచి తీసేశారు. హెచ్ఐవీ పింఛన్లు జనవరి 1కి 2392 ఉండగా వాటిలో ఎన్ని కోసేశారో అధికారులు వెల్లడించలేదు. మొత్తానికి జనవరి 1కి లబ్ధిదారుల సంఖ్య 2,48,084 ఉండగా జూన్ 1కి వచ్చేసరికి 2,42,300కి తగ్గింది. ఈ లెక్కన 5783 పింఛన్లు వ్యత్యాసం ఉంది. వీటిలో 2392 హెచ్ఐవీ పింఛన్లు ఉన్నాయి. అయితే వీటిలో ఎన్ని తగ్గిం చారనే సమాచారం లేదు. కొత్త పింఛనుదారులు పెరిగినా లబ్ధిదారుల సంఖ్య మాత్రం పెరగడం లేదు.ఏవో చిన్న చిన్న కారణాలతో పింఛను నిలుపుదల చేయడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలో మొత్తం సుమారు 4 వేల పింఛన్లను రద్దు చేసినట్టు తెలుస్తోంది. ఇది చాలదన్నట్టు ఉన్న లబ్ధిదారులకైనా సక్రమంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నారా అంటే అదీ లేదు. పండుటాకులను ఈ నెలా ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు. పింఛన్లు ఈ నెల కూడా బ్యాంకుల ద్వారానే ఇవ్వడంతో వృద్ధులు బ్యాంకుల ఎదుట క్యూ కడుతున్నారు.. బ్యాంకు సిబ్బంది చీకొడుతున్నా పాపం పింఛనుదారులు మాత్రం ఏం చేయాలో తెలియక అక్కడే గంటల తరబడి నిలబడి ఉంటున్నారు.. మరో వైపు బ్యాంకు సిబ్బంది బ్యాంక్ సర్వీస్ సెంటర్లకు వెళ్లి పింఛన్లు తీసుకోవాలని చెప్పడంతో అక్కడా పెద్ద ఎత్తున క్యూలు ఉంటున్నాయి. ఒక్కో లబ్ధిదారు నుంచి సుమారు రూ.100లు తీసుకుని రూ.2900 చేతిలో పెడుతున్నారు. దీనిపై వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతకాలం ఈ కష్టం అంటూ బాధపడుతున్నారు.ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న విడుదలైంది. ఆ నెల పింఛను ఏప్రిల్‌లో సచివాలయ సిబ్బంది ద్వారా సునాయాసంగా కేవలం రెండు రోజుల్లోనే ఇంటింటికీ పంపిణీ చేశారు. అదే తప్పయినట్టు జగన్ మనసు మళ్లీ మారిపోయింది. సచివాలయ సిబ్బందితో పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేస్తే ఓట్లు పడవన్న ఉద్దేశంతో బ్యాంకుల్లో వేయించారు.. పోలింగ్ ముగిసినా ఈ నెల పింఛన్లు బ్యాంకుల్లోనే వేయడంతో వృద్ధులు లబోదిబోమంటున్నారు. వచ్చే ప్రభుత్వమైన తమ పింఛన్ల పునరుద్ధరణపై దృష్టి సారించి, ఇంటి వద్దే పంపిణీ చేయాలని వేడుకుంటున్నారు.

మండలాల వారీగా రద్దు ఇలా..

మండలం	జనవరి 1కి	జూన్ 1కి	రద్దు
అనపర్తి	10586	10466	120
బిక్కవోలు	10958	10809	149
రంగంపేట	9192	9055	137
దేవరపల్లి	11364	11199	165
గోపాలపురం	9397	9261	136
నల్లజర్ల	11842	11672	170
గోకవరం	10866	10720	146
చాగల్లు	9735	9529	206
కొవ్వూరు	10438	10287	151
కొవ్వూరు అర్బన్	4065	4018	047
తాళ్లపూడి	8060	7952	108
నిడదవోలు	10710	10570	140
నిడదవోలు అర్బన్	4418	4348	070
పెరవలి	10571	10449	122
ఉండ్రాజవరం	10701	10536	165
రాజమండ్రి	29944	29492	452
రాజమండ్రి రూరల్	20141	19892	249
కడియం	12325	12160	165
కోరుకొండ	12710	12505	205
రాజానగరం	15769	15611	158
సీతానగరం	11899	11769	130

నల్లమిల్లికి అభినందనలు


నల్లమిల్లికి శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ శాఖల ఉద్యోగులు

అనపర్తి/రంగంపేట, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి గురువారం వివిధ శాఖల అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్‌శాఖ డీఈ, ఏడీఈ, ఏఈలతో బాటు సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యశాఖ సిబ్బంది రామవరం చేరుకుని శుభాకాంక్షలు పాల్గొని నల్లమిల్లికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజమహేంద్రవరానికి చెందిన బీజేపీ నాయకురాలు హారిక ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నల్లమిల్లికి శుభా కాంక్షలు తెలిపారు. అలాగే మండల కేంద్రమైన రంగంపేట టీడీపీ నాయకుడు పోతుల సత్తిబాబు, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు రామవరంలో రామకృష్ణారెడ్డి కలిసి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.


ద్వారకాతిరుమలకు న్యాయవాది పాదయాత్ర

ద్వారకా తిరుమలకు హైకోర్టు న్యాయవాది పాదయాత్ర

అనపర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థిత్వం నల్లమిల్లికి ఖరారు కావాలని కోరుతూ ద్వారకా తిరుమల చినవెంకన్నకు రామవరం గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి మొక్కుకున్నారు. నల్లమిల్లి అభ్యర్థిత్వం ఖరారై ఎన్నికల్లో విజయం సాధించడంతో శివారెడ్డి గురువారం రామవరం ద్వారకా తిరుమలకు బయలుదేరారు. పాదయాత్రను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యువనేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.


విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్


ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణులు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6 : విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు నక్కా చిట్టి బాబు ఆధ్వర్యంలో నగరంలోని విశ్వబ్రాహ్మణులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ నామగిరి బాబ్జి, సంఘం అధ్యక్షుడు లక్కోజు వీరభద్రరావు, రాష్ట్ర నాయకులు పమిడిపల్లి కోటేశ్వరరావు, అప్పలాబత్తుల సత్తిబాబు, గండేబత్తుల శ్యామ్, చించినాడ తాతాజీ, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, పాలవలస బాబ్జి, సింహాద్రి కోటిలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోమాలమ్మకు 108 బిందెలతో జలాభిషేకం


అమ్మవారికి అభిషేకం చేస్తున్న మహిళలు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6: కూటమి విజయంతో మహిళలు మొక్కుతీర్చుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాజమహేంద్రవరం ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి శ్రీనివాస్ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తే 108 బిందెలతో సోమాలమ్మకు జలాభిషేకం చేస్తామని మహిళలు మొక్కుకున్నారు. కోరిక తీరడంతో గురువారం టీడీపీ అంగన్‌వాడీ కమిటీ అధ్యక్షురాలు బోను ఈశ్వరి, తెలుగు మహిళా అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి కొత్తపేట నుంచి 108 బిందెల నీళ్లతో గరగ నృత్యాల మధ్య సోమాలమ్మ ఆలయానికి చేరుకుని జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ టీడీపీ ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకిరామయ్య, రుంకాని విజయ్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, శనపతి సత్తిబాబు, బంగారు నాగేశ్వరరావు, కిలపర్తి నాగభూషణం, కడియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకేశ్‌కు శేషారావు శుభాకాంక్షలు

నిడదవోలు, జూన్ 6: రాష్ట్ర ప్రజలంతా మీతోనే ఉన్నారని చంద్రబాబునాయుడుతో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. గురువారం సాయంత్రం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో అధినేత చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిసి విజ యాన్ని అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6: కాకినాడలో విక్టరీ సూటో ఖాన్ కరాటే మాస్టర్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం విద్యార్థులు సత్తా చాటారని మాస్టర్ పిల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. 8నుంచి 18 ఏళ్ళ వయసున్న విద్యార్థులు కటాస్, స్పారింగ్‌లో ప్రతిభను కనబరిచారని తెలిపారు. విద్యార్థులు సీహెచ్.మురళీ, ఏ.పవన్, జె.నవ్యసిహెచ్.జైదీప్, జె.శశాంత్, ఎస్.వీహాస్ సూర్య, కె.జాక్సాస్, పి.పూజ, ఎస్.శ్రీలక్ష్మీలత ఎండీ ఆయేషా, పి.శ్రీరామ్, ఏ.అహషేక్, కె.హర్షల్, కె.జయకర్, కె.దివాకర్ గోల్డ్‌మెడల్స్ సాధించారని తెలిపారు. అలాగే జె.నక్షత్ర, ఎ.పూజ, ఎస్.శరత్, ఎస్.నిఖిలేష్, కె.లాస్య ఎ.కీర్తన, ఎస్.నిఖిలేష్ సిల్వర్ మెడల్స్‌ను సాధించారని తెలిపారు. సత్తా చాటిన విద్యార్థులను ఇండియా స్టైల్ ఛీఫ్ ఆర్.మల్లికార్జున్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారన్నారు.

చంద్రబాబును కలిసిన అచ్చిబాబు, ముప్పిడి

కొవ్వూరు, జూన్ 6: టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను గురువారం కొవ్వూరు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలో కొవ్వూరు కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య(అచ్చిబాబు), ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ఆళ్ల హరిబాబు గురువారం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, సత్కరించారు. అచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించడం పట్ల చంద్రబాబుని కలిసి అభినందనలు తెలియజేశామన్నారు. చంద్రబాబు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నియోజకవర్గ ప్రజలు నిలబెట్టారన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కష్టపడిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అచ్చిబాబు నాయకత్వంలో నాయకులు, ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు.

లోకేశ్‌ను కలిసిన జవహర్



కొవ్వూరు/తాళ్లపూడి, జూన్ 6: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లిలో మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్, తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, పారిశ్రామికవేత్త గొరిజాల వెంకట ప్రసాద్ వేర్వేరుగా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జీవీ ప్రసాద్ కొవ్వూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ముప్పిడి వెంకటేశ్వరరావుని కలిసి అభినందనలు తెలిపారు.

కూటమి ప్రభుత్వం కోసం 43 రోజుల హోమం

నల్లజర్ల, జూన్ 6: కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో మద్దిపాటి వెంకట్రాజు, రాజమహేంద్రవరం పార్లమెంట్‌లో పురందేశ్వరి విజయం సాధించాలని కోరుతూ 43 రోజులుగా ఉపసర్పంచ్ యద్దనపూడి బ్రహ్మరాజు,లక్ష్మి దంపతులు హోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమం గురువారం ముగింపు కావడంతో ఘనంగా పూర్ణహుతి నిర్వహించారు. వేద పండితుడు శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.


ప్రకాశరావుపాలెంలో హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి, బాపిరాజు, బ్రహ్మరాజు దంపతులు

నియంత పాలనకు చరమగీతం హర్షణీయం

పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 6: ప్రపంచంలో అరాచకత్వంతో పరిపాలన చేసిన ఏ నాయకుడు చరిత్రలో విజయం సాధించలేదని, రాష్ట్రంలో ఇదే జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాచైతన్యంతో రాష్ట్రంలో నియంత పాలన అంతమైందని హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా భయం గుప్పెట్లో బతికిన ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో ప్రతీకారం తీర్చుకున్నారన్నారు. అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబే న్యాయం చేస్తారని ప్రజలు పూర్తిగా విశ్వసించారని, అందుకే కూటమికి అధికారం అప్పగించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను, ప్రజాస్వామ్యవాదులను, ప్రజలను అణచివేయాలని చూస్తే ఫలితాలు ఈ విధంగానే ఉంటాయన్నారు.

కాలభైరవస్వామికి పూజలు


మొక్క నాటుతున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

ధవళేశ్వరం, జూన్ 6: ధవళేశ్వరం నీటి పారుదల శాఖ కార్యాలయాల వద్ద సాయి హనుమాన్ ఆలయంలోని కాలభైరవ స్వామికి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ట్రస్టీ పి.శేషుకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో నీరుపారుదల శాఖ ఎస్ఈ జె.శ్రీనివాసరావు, సిబ్బంది, ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం, పక్కనే ఉన్న పార్కులో జువ్వి, వెలగ, మోదుగ, ఉసిరి, కదంబం మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెడ్ వర్క్స్ ఈఈ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, ఏఈ సాయిరాం, ఏపీ ఎన్జీవో నాయకులు బొబ్బిలి శ్రీనివాసరావు, లక్ష్మణుడు ,షైనీ, కె.దేవి, లయన్స్ క్లబ్ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు, జీవీఎస్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కాపవరంలో ఘనంగా పట్లమ్మ జాతర


అమ్మవారిని దర్శించుకుంటున్న నల్లమిల్లి

బిక్కవోలు, జూన్ 6: కాపవరం గ్రామ దేవత శ్రీపట్లమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం రాత్రి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ కొట్టు రామకృష్ణ, టీడీపీ నాయకులు ప్రభుదాస్, మణికంఠ, ఆదినారాయణ, చక్రరావు, రవి తదితరులున్నారు.

బీవీఆర్ సహకారం మరువలేనిది : బత్తుల


బీవీఆర్‌కు స్వీట్ తినిపిస్తున్న బత్తుల

కోరుకొండ, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి అందించిన సహాయ సహకారాలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఆయనను బూరుగుపూడిలోని టీడీపీ కార్యాలయం వద్ద గురువారం బత్తుల దంపతులు అభినందించి, సత్కరించారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ ఓట్లు చీలిపోకుండా అన్నీ గాజుగ్లాసు గుర్తుపై పడే విధంగా బదలాయింపు చేయడంలో బీవీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగకేశవరావు, అడపా వీరబాబు, మళ్ళ అప్పల నర్సారావు, మార్ని రాము, కందుల బాబురావునాయుడు, గండి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వేగుళ్లను కలిసిన చంటిబాబు



దివాన్‌చెరువు, జూన్ 6: ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ప్రజలు అపూర్వ మద్దతిచ్చి అఖండ విజయం చేకూర్చారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు అన్నారు. మండపేట ఎమ్మెల్యేగా నాలుగోసారి ఎన్నికైన సందర్భంగా వేగుళ్ల జోగేశ్వరరావును గురువారం మండపేటలో కలిసి సత్కరించినట్టు ఇక్కడ విలేకరులకు తెలిపారు. తాను ఎన్నికల పరిశీలకుడిగా పనిచేసిన మండపేట నియోజకవర్గంలో వేగుళ్లకు 44,435 ఓట్లు మెజారిటీ లభించడం సంతోషంగా ఉందన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: సత్యభామ
సూర్యామినీ	: ముంజ్యా
సూర్యాప్యాలస్	: బ్యాడ్ బాయ్స్
స్వామి	: భజే వాయువేగం
శివజ్యోతి	: రక్షణ
అనుశ్రీ(సాయికృష్ణ)	: మనమే
రాజా	: బ్యాడ్ బాయ్స్
ఊర్వశి	: ఆ ఒక్కటీ అడక్కు
రంభ	: లవ్ మీ, ప్రేమించొద్దు
మేనక	: బాక్
అప్సర	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
కుమారి	: గంగం గణేశా
వీఎస్ మహల్(నామవరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
వెంకటసూర్య(కడియం)	: మనమే
సత్యగౌరి (అనపర్తి)	: బాక్
సూర్యశ్రీ (అనపర్తి)	: ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: మనమే
రామకృష్ణ(కోరుకొండ)	:
గీతాసినిమాస్ (సీతానగరం)	:
శ్రీనివాస (గోకవరం)	: కృష్ణమ్మ
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్
లలితామహల్(రంపచోడవరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
నవయుగ(చింతూరు)	: ఆ ఒక్కటీ అడక్కు



ఎన్నికల కోడ్ ఎత్తివేత

రాజమహేంద్రవరం, జూన్6(ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక ఎన్నికల-2024 ప్రవర్తనా నియమావళి(ఎన్నికల కోడ్) గురువారం సాయంత్రం 5 గంటలతో ముగిసిందని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. మార్చి 16వ తేదీన కోడ్ వచ్చి 83 రోజుల పాటు అమలులో ఉందన్నారు. నేటి నుంచి విజేతలైన అభ్యర్థులు విజయోత్సవాలు జరుపుకోవచ్చని.. విగ్రహాల ముసుగులు తొలగించాలని సూచించారు. కోడ్ కారణంగా ఆగిపోయిన అభివృద్ధి పనులు పునఃప్రారంభమవుతాయన్నారు.





గెలుపు ఆనందం

గెలుపు ఆనందాన్ని కూటమి అభ్యర్థులు చంద్రబాబుతో పంచుకుంటున్నారు.. ఒక్కొక్కరుగా వెళ్లి ఆయనను కలుసుకుంటున్నారు.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి కూటమి అభ్యర్థులు కంటి మీద కునుకు లేకుండా గడిపారు.. అయితే ఫలితాలు కూటమికి అనుకూలంగా వచ్చాయి.. అఖండ విజయాన్ని అందించాయి.. వైసీపీని మట్టి కరిపించాయి. వైనాట్ 175 అన్న జగన్‌ను ఓటర్లు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. కూటమికి 164 స్థానాలు కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో కూటమి అభ్యర్థులు విజయోత్సాహంలో ఉన్నారు. రాష్ట్రానికి కాబోయే సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే విజేతలుగా నిలిచిన అభ్యర్థులు కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలుగు దేశం పార్టీ సెంట్రల్ కార్యాలయం మంగళగిరిలో గురువారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే విజేత ముప్పిడి వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమని రామకృష్ణారావు కలిశారు. - కొవ్వూరు/ రాజమహేంద్రవరం సిటీ



జేసీ తేజ్‌భరత్‌కు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

దేశంలో మొదట ఫలితం రాజమండ్రి రూరల్

జేసీ తేజ్ భరత్‌కు కలెక్టర్ అభినందన

రాజమహేంద్రవరం, జూన్6(ఆంధ్రజ్యోతి) : దేశంలోనే మొదటగా రాజమహేంద్రవరం రూరల్ నుంచి టీడీపీ అభ్యర్థి గోర్లంట బుచ్చయ్యచౌదరి విజయం సాధించినట్టు ప్రకటించిన జేసీ తేజ్ భరత్‌ను కలెక్టర్ డా. కె.మాధవీలత గురువారం అభినందించి మాట్లాడారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం ఆమె రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. వాస్తవానికి రౌండ్లను బట్టి రాజమహేంద్రవరం రూరల్ ఫలితం ఆఖరున ప్రకటించాలి కానీ అక్కడి ఆర్వో, జేసీ ఎస్.తేజ్‌భరత్ చొరవ, కౌంటింగ్ అధికారుల సమన్వయంతో మొదటి ఫలితంగా వచ్చిందన్నారు. జిల్లాలోని ఎంపీ స్థానంతో పాటు మిగతా అసెంబ్లీ ఫలితాలు అందరికంటే ముందే ప్రకటించగలిగామన్నారు. రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, వారి సిబ్బంది, ఎంతో నిబద్ధతతో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేశారన్నారు.మీడియా పోషించిన పాత్ర వల్ల ఎన్నికలు సజావుగా సాగ దానికి ఉపయోగపడిందని చెప్పారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎస్పీ పి.జగదీశ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించారని ప్రశం సించారు. జేసీ ఎస్.తేజ్‌భరత్, మునిసిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ కె.మాధవీలత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే తామంతా పనిచేయగలిగామన్నారు. సమావేశంలో డీఆర్వో జి.నరసింహులు, సబ్‌కలెక్టర్ అశుతోష్‌మిశ్రా, ఆర్డీవో ఎ. చైత్రవర్షిణి, కెఎల్ శివజ్యోతి, ఆర్‌వీ.రమణ నాయక్, ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.



ఆనందం పంచుకున్నారు : రాజమండ్రి ఎంపీ విజేతగా నిలిచిన తల్లి దగ్గుబాటి పురందేశ్వరికి స్వీటు తినిపిస్తున్న కుమార్తె, కుమారుడు (ఫైల్)

మంత్రులూ.. మటాష్!



కూటమి సునామీలో ఇద్దరు జిల్లా మంత్రులు గల్లంతు

- పనిచేయని జగన్ మంత్రం
- స్థానాలు మార్చినా ఫలితం శూన్యం
- మద్దిపాటి చేతిలో మంత్రి వనిత ఓటమి
- గోరంట్ల చేతిలో మంత్రి వేణుకు పరాజయం
- వనిత స్వగ్రామంలోనూ కూటమిదే పైచేయి
- గోరంట్లకు 64,090 ఓట్ల మెజార్జీ
- మద్దిపాటికి 26,784 మెజార్టీ
- ఎక్కడా ప్రభావం చూపని మంత్రులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కూటమి సునామీలో అందరూ కొట్టుకుపోయారు... మంత్రులూ లేదు.. ఎమ్మెల్యేలు లేదు.. ఏడుకు ఏడు నియోజకవర్గాల్లోనూ ఓటరు ఎవరినీ చూడలేదు.. జిల్లా వ్యాప్తంగా ఒకటే తీర్పునిచ్చారు..వైసీపీ జిల్లా మంత్రులు మరీ ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నారు. జిల్లాలో ఏకంగా ఐదేళ్ల పాటు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తానేటి వనిత తొలిసారిగా బరిలో దిగిన టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు చేతిలో ఘోరంగా పరాజయం పాలయ్యారు. ఆమె గత ఎన్నికల్లో కొవ్వూరు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిమంత్రివర్గంలోనే మహిళా శిశు సంక్షేమశాఖ, రెండో దఫా హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో చాలా మంది మంత్రులు కేవలం మొదట రెండున్నరేళ్లు మంత్రి పదవిలో ఉండగా వనిత ఏకంగా ఐదేళ్లూ మంత్రిగా వ్యవహరించారు. అయితే కొవ్వూరులో తీవ్ర వర్గవిభేదాల కారణంగా ఆమె గెలుపు కష్టమనే కోణంలో కొవ్వూరు నుంచి మార్చి గోపాలపురం నుంచి పోటీ చేయించారు. కానీ ఆమె గతంలో గోపాల పురం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వార వైసీపీలో చేరారు. ఆమె సొంతూరు గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం యర్నగూడెం. ఆమె తండ్రి కూడా ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ గ్రామంలో మొత్తం 5177 ఓట్లుగా పోలవ్వగా వనితకు 2193 ఓట్లు మాత్రమే లభించాయి. టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు 2774 ఓట్లు లభించాయి. వనిత కంటే 581 ఓట్లు అధికంగా వచ్చాయి.ఆమె సొంతూరులోనే ఆమెకు మెజార్టీ రాలేదు. అక్కడి ప్రజలను టీడీపీ అభ్యర్థి ఆక ట్టుకోగలిగారు. టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు స్వగ్రామం ఇదే నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం పరిధిలోని ప్రకాశరావుపాలెం. అక్కడ నాలుగు పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.అక్కడ పోలైన ఓట్లలో వెంకట్రాజుకు 2101 ఓట్లు రాగా వనితకు కేవలం 1581 ఓట్లు వచ్చాయి. వెంకట్రాజుకు స్వగ్రామంలో 520 ఓట్లు మెజార్టీ లభించడం గమనార్హం. ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వెంకట్రాజు అంచలంచె లుగా ఎదిగి మంత్రి తానేటి వనితను ఓడించి ఎమ్మెల్యే అయ్యారు.అయనకు 26,784 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక్కడ మొత్తం 2,11,659 ఓట్లు పోలవ్వగా మద్దిపాటికి 1,14,420 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తానేటి వనితకు కేవలం 87,636 ఓట్లు లభించాయి.జిల్లాలో మరో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ.జిల్లా రాజకీయాల్లో పెద్దాయనగా ఉన్న గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. గోరంట్ల ఇప్పటికి జిల్లాలో 11 సార్లు పోటీ చేశారు. రాజమండ్రి సిటీలో నాలుగు సార్లు గెలిచారు. పొత్తుల కారణంగా రాజమహేంద్రవరం రూరల్‌లో 2014 నుంచి పోటీ చేసి వరుసగా గెలుస్తున్నారు. రూరల్‌లో హ్యాట్రిక్ సాధించారు.సిటీ,రూరల్‌లో మొత్తం ఏడుసార్లు గెలిచారు. అయనను ఎలాగైనా ఓడించాలని వైసీపీ కుట్ర చేసి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా ఉన్న వేణును రూరల్‌కు బదిలీ చేశారు. వేణు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కూడా ఉండేవారు. ఆయన టీడీపీ సంప్రదాయ ఓట్లయిన బీసీ ఓటు బ్యాంక్‌ను కొల్లగొట్టే ప్రయత్నం చేశారు.అది నెరవేర లేదు.ఏడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రూరల్ ఎమ్మెల్యే సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ఏకంగా 64,090 ఓట్లు మెజార్టీ సాధించారు. రూరల్‌లో మొత్తం 2,02,058 ఓట్లు పోలవ్వగా, గోరంట్ల బుచ్చయ్యచౌదరికి 1,29,068 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి రాష్ట్ర మంత్రి చెల్లు బోయిన వేణుకు కేవలం 64,090 ఓట్లు లభించాయి. ఇలా ఇద్దరు మం త్రులు ఓటమి పాలయ్యారు.



సరిదిద్దుకుంటాం : గూడూరి

రాజమహేంద్రవరం, జూన్ 6(ఆంధ్రజ్యోతి: ఎన్నికల్లో ఓటమిపై విశ్లేషించుకుని పొరబాట్లను సరిదిద్దుకుంటామని రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల వారికీ మేలు చేసినా ఎక్కడ తప్పు జరిగిందనేది ఇంకా తెలియడం లేదన్నారు. ముఖ్యంగా మహిళలు, మైనార్టీలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు అందరికీ లబ్ధి చేకూర్చామన్నారు.అన్ని విధాలుగా పని చేసినా ఎక్కడో లోపం ఉందన్నారు. ఆ పరిపాలనా లోపాన్ని పునఃసమీక్షించుకుంటామన్నారు.

చిన్నమ్మ దూకుడు

- జిల్లాలో ఎక్కడా తగ్గలే
- ఏడు అసెంబ్లీల్లో ఆదరణ
- ప్రతి దశలోనూ పైచేయి
- ఎన్‌టీఆర్ కుమార్తెగా గుర్తింపు
- అఖండ విజయం సాధింపు
- 55.38 శాతం ఓట్లు

రాజమహేంద్రవరం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ కుమార్తె ఎక్కడా తగ్గలేదు.. కౌంటింగ్ ఆరంభం నుంచి దూసుకుపోయారు.. రౌండ్ రౌండ్‌కు మెజార్టీ పెంచుకుంటూపోయారు. కూటమి అభ్యర్థి చిన్నమ్మ దూకుడుకు లోక్‌సభ బరిలో నిలిచిన మిగిలిన 11 మంది అభ్యర్థులు ఇంటిబాట పట్టారు. లోక్‌సభ నియోజకవర్గంలో ప్రధానం ఇద్దరి మధ్యే పోటీ జరిగింది. కూటమి నుంచి బీజేపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి తలపడగా ప్రత్యర్థిగా వైసీపీ నుంచి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బరిలో నిలిచారు. రాజమహేంద్రవరం ఎంపీ విజేతగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన దగ్గుబాటి పురందేశ్వరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు శాసన సభ స్థానాల్లో ఎక్కడా తగ్గలేదు. అన్ని సెగ్మెంట్లలో స్పష్టమైన మెజార్టీతో ప్రజలు ఆదరించారు. రాజమహేంద్రవరం సిటీ, రూరల్‌లో కలిపి 3,80,197 మంది ఓటు వేయగా వారిలో సగానికిపైగా అంటే 2,30,909(60.73 శాతం) మంది ఆమెకు ఓటేశారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని 237 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 13,11,751 ఓట్లు పోల్ కాగా 7,26,515 (55.38 శాతం) ఓటర్లు ఆమెను ఆదరించారు. 2014లో తన సమీప అభ్యర్థి బొడ్డు వెంకట రమణ చౌదరి(వైసీపీ)పై మాగంటి మురళీ మోహన్ (టీడీపీ) 1,67,434 ఓట్లతో విజయం సాధించారు. 2019లో మాగంటి రూప(టీడీపీ)పై మార్గాని భరత్ రామ్(వైసీపీ) 1,21,634 ఓట్లు సాధించారు. వాటన్నింటినీ పురందేశ్వరి తుడిచి పెట్టేశారు.సమీప ప్రత్యర్థి గూడూరి శ్రీనివాస్‌పై 2,39,139 ఓట్ల ఆధిక్యం సాధించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 1577 పోలింగ్ కేంద్రాలు ఉండగా అత్యధికంగా కొవ్వూరు నియోజకవర్గంలోని 171వ నెంబరు పోలింగ్ స్టేషన్‌లో 978 ఓట్లు పురందేశ్వరి సాధించారు.

రాజానగరం(216)

స్టేషన్	ఓట్లు
153	898
122	849
171	814
209	762
154	759

అనపర్తి(228)

స్టేషన్	ఓట్లు
166	780
204	740
27	710
53	697
115	691

రాజమండ్రి (237)

స్టేషన్	ఓట్లు
38	765
170	744
217	729
76	723
56	710

రూరల్ (267)

స్టేషన్	ఓట్లు
43	817
219	780
195	743
203	729
106	720

కొవ్వూరు(176)

స్టేషన్	ఓట్లు
171	978
99	878
112	821
148	818
062	805

నిడదవోలు(205)

స్టేషన్	ఓట్లు
135	839
164	794
128	786
77	777
6	776

గోపాలపురం(248)

స్టేషన్	ఓట్లు
203	768
61	717
153	692
152	690
17	653

శాసన సభ స్థానాల వారీగా

అసెంబ్లీ	డి.పురందేశ్వరి	జి.శ్రీనివాస్	వ్యత్యాసం
అనపర్తి	107752	77984	29768
రాజానగరం	97157	66977	30180
రాజమండ్రి	113284	52074	61210
రూరల్	117625	66556	51069
కొవ్వూరు	83627	61834	21793
నిడదవోలు	95597	69599	25998
గోపాలపురం	103599	88148	15541
పోస్టల్	7874	4204	3670
మొత్తం	7,26,515	4,87,376	2,39,139

పార్లమెంట్‌లో నోటాకు 24వేలుపైనే..

రాజమహేంద్రవరం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఎంపీ స్థానంలో నోటాకు చాలా మంది ఓటేశారు. పురందేశ్వరితో సహ మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 7 అసెంబ్లీ స్థానాల్లోనూ నోటాకు ప్రతి స్థానంలో 2వేలకుపైనే ఓట్లు పడడం గమనార్హం. పోస్టల్ బ్యాలెట్‌లోనూ 133 మంది నోటాకు ఓటు వేశారు. అన్ని నియోజకవర్గాల్లో చూస్తే గోపాలపురం నియోజకవర్గంలో ఎక్కువ మంది నోటా మీట నొక్కారు.అనపర్తిలో 3453, రాజానగరం 4077, రాజమండ్రి సిటీ 1992, రూరల్ 2938, కొవ్వూరు 3012, నిడదవోలు 2782,గోపాలపురం 6048, పోస్టల్ బ్యాలెట్‌లో 133 ఓట్లు పోలయ్యాయి.12 మంది అభ్యర్థులు ఎవరూ నచ్చలేదని ఓటేయడం గమనార్హం.

ఇసుక దొంగలను.. పడతారా!?



- నిన్నటి వరకూ సాగిన ఇసుక అక్రమ దందా
- ఎక్కడికక్కడ కొండలుగా స్టాక్ పాయింట్లు
- ప్రభుత్వం మారడంతో ఆగిన ర్యాంపులు
- నిన్నటి వరకూ కన్నెత్తి చూడని అధికారులు
- నేడు ఏం చేస్తారో చూడాలి మరి

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

సుప్రీంకోర్టును ఆదేశించినా.. కలెక్టర్ తనిఖీలు చేసినా.. ఉన్నతాధికారులు హెచ్చరించినా ఎక్కడా ఇసుక తవ్వకాలు ఆగలేదు.. ఒక పక్క పోలింగ్ జరుగుతున్నా..కౌంటింగ్ జరుగుతున్నా ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోయాయి.. ఎటువంటి భయంలేకుండా తవ్వేశారు. కడియం మండలం బుర్రిలంకలో గోదావరి గట్టుకు చేర్చి ఇసుక కొండలు ఉన్నాయని ఆంధ్రజ్యోతి చెప్పినా పట్టించుకోలేదు.. ఎస్పీ కార్యాలయానికి అతి చేరువలో మరో ఇసుక కొండను పోగేసినా కన్నెత్తి చూడలేదు.. మాకేం భయం.. ఏమైనా ఉంటే అక్కడ తేల్చుకుంటాం అనేలా ఇసుకాసురులు రెచ్చిపోయారు.. ఉన్నతాధికారులు వంత పాడారు.. డ్రెడ్జింగ్ ముసుగులో సాగుతున్న అక్రమాలను ఆంధ్రజ్యోతి బయట పెట్టినా కనీసం కన్నెత్తి చూడలేదు. అయితే గురువారం చూస్తే అంతా సైలెంట్.. గోదారంతా ప్రశాంతంగా.. ఖాళీగా కనిపించింది.. ఐదేళ్ల తరువాత గోదారమ్మకు కాస్త ప్రశాంతత లభించింది. ఎందుకంటే ప్రభుత్వం మారడంతో ఇసుక అక్రమాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. తెలుగుదేశం-జనసేన- బీజేపీ కూటమి అఖండ విజయం సాధించడంతో ఇసుక దొంగలు పరారయ్యారు. ఇప్పటి వరకూ జిల్లాలోని ఇసుక పేరిట రూ. కోట్లు దోచుకున్న ఆర్కె అనే వ్యక్తి వదిలేసి వెళ్లిపోయాడు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రకరకాల పేర్లతో ఇసుక దోపిడీ చేస్తున్న సంగతి తెలిసిందే. గతంలోని కాంట్రాక్టు ముగిసిపోవడంతో గతేడాది మే నుంచి వైసీపీ నేతలు నేరుగా పాత కాంట్రాక్టు సంస్థ బిల్లులుతో దోపిడీ చేసిన సంగతి తెలిసిందే. ముందుగానే వైసీపీ పెద్దలకు రూ.కోట్లు ముట్టచెప్పి తర్వాత సబ్-లీజుదారులు ఇసుక అక్రమాలు కొనసాగించారు. హైకోర్టు ఆదేశించినా, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా, చివరకు సుప్రీంకోర్టు ఆగ్రహించినా కూడా ఇసుక అక్రమాలను అధికారులు అడ్డుకోలేకపోయారు. చివరకు తప్పుడు నివేదికలు కూడా ఇవ్వగలిగారు. వైసీపీ నేతలు అంతలా అధికార్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రతి సోమవారం నివేదిక ఇవ్వాలని జిల్లా కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించినా తూతూమంత్రంగా నివేదిక ఇచ్చారు.. ఇసుక అక్రమాలు జరగడంలేదని సాక్షాత్తు కలెక్టర్ నివేదిక ఇవ్వడం గమనార్హం. అధికారికంగా డ్రెడ్జింగ్ జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు చెప్పిన సంగతి తెలిసిందే. ఇవాళ అది కూడా ఆగిపోయింది. కొన్ని ఓపెన్ ర్యాంపులు ఆపారు. అయితే అధికారులు అసలు పట్టించుకోవాల్సిన అక్రమాలు చాలా ఉన్నాయి. ఇప్పటి వరకూ ఓపెన్ ర్యాంపుల్లో అక్రమంగా యంత్రాలతో తవ్వి అనేక చోట్ల ఇసుక స్టాక్‌పాయింట్లు పెట్టారు. గతంలో ఒక పద్ధతి ఉండేది. ప్రతి స్టాక్‌లో ఎంత ఇసుక ఉండేదనే లెక్క ఉండేది. ఇవాళ లెక్కాపత్రం లేదు. ఎప్పుడూ తాము ఈ ర్యాంపులకు అనుమతులు ఇవ్వలేదని, తమ వద్ద అటువంటి పత్రాలు కూడా ఏమీ లేవని మైన్స్ అధికారుల కథనం.కానీ ఈ స్టాక్ పాయింట్ల జోలికి పోరు. కనీసం తనిఖీ చేసి ఇది ఎవరిదో తేల్చవలసిన బాధ్యత, మైన్స్, ఇరిగేషన్, సెబ్, రెవెన్యూ,భూగర్భజలం, పోలీస్ వంటి అధికారులకు ఉంది. కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు. ఇరిగేషన్ అధికారులు మరీ దారుణం.అసలు కన్నెత్తి చూడడమే మానేశారు. గత ఐదేళ్లుగా మామూళ్ల మత్తులో జోగుతూ తిమింగళాల మాదిరిగా తయారయ్యారు. ప్రభుత్వం మారినా నేటికీ ఆ తీరు మార్చుకోలేదు.. అయితే ఇప్పటి వరకూ అబద్దాలు ఆడిన అధికారులు కంగారు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం ఇవన్నీ ఆరా తీస్తే లెక్కలు ఎలా చెప్పాలని భయపడుతున్నారు. ఒక్క రికార్డులేదు. అధికారికంగా అనుమతులు లేవు. జిల్లాలో వేల కోట్ల ఇసుక ఆదాయం పక్కదారి పట్టేసింది.

ఇసుక కొండలు స్వాధీనం చేసుకుంటారా?

రాజమండ్రి, కొవ్వూరు డివిజన్లలో చాలా ఇసుక కొండలు ఉన్నాయి. సాక్షాత్తు ఎస్పీ కార్యాలయం పక్కనే ఒక ఇసుక కొండ ఉంది.. బుర్రిలంక ర్యాంపు వద్ద మరో ఇసుక కొండ ఉన్నట్టు సమాచారం.ఇలా ఎక్కడపడితే అక్కడ ఇసుక కొండలు పెట్టేశారు. ఆ ఇసుక ఎవరు తవ్వారో, వారికి ఎవరు అనుమతిచ్చారో, యంత్రాలతో ఎందుకు తవ్వారో, ఈస్టాక్‌లలో ఎంత ఇసుక ఉందో అధికారుల వద్ద లెక్కలు,ఆధారాలు లేవు. వాటిని అధికారులు ఎలా స్వాధీనం చేసుకుంటారో చూడాలి.నిన్నటి వరకూ వారి చుట్టూనే తిరిగిన అధికారులు ఇప్పుడేం చేస్తారో చూడాలి.ఇక ర్యాంపుల్లో ఉన్న యంత్రాల సంగతి తేల్చాల్సి ఉంది. గత ఐదేళ్లగా నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతోనే ఎగుమతి దిగు మతులు చేస్తున్నారు.అయినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడైనా ర్యాంపుల్లో వదిలేసిన యంత్రాలపై అధికా రులు దృష్టి సారించాల్సి ఉంది. అంతే కాకుండా ఇష్టానుసారంగా తవ్వేసిన ఏటిగట్లను మూయించాల్సి ఉంది.



ప్రశంసాపత్రాలతో సెబ్ అధికారులు

తూర్పు సెబ్‌కి 4 పురస్కారాలు

ఉత్తమ దర్యాప్తు అధికారిగా సౌత్ ఇన్‌స్పెక్టర్‌గా హనుశ్రీ

రాజమహేంద్రవరం, జూన్ 6(ఆంధ్రజ్యోతి): స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) శాఖలో 2023 ఏడాదికి వివిధ కేటగిరీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్రస్థాయిలో తూర్పుగోదావరికి 4 పురస్కారాలు దక్కాయి.రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిన తూర్పుగోదావరి తరపున జిల్లా జాయింట్ డైరెక్టర్ పిట్టా సోమశేఖర్ సెబ్ కమిషనర్ రవి ప్రకాశ్ చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్నారు. ఉత్తమ దర్యాప్తు కేటగిరీలో రాజమహేంద్రవరం సెబ్ సౌత్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హనుశ్రీ, రంగంపేట సెబ్ ఇన్‌స్పెక్టర్‌గా గతంలో పనిచేసిన వెంకటలక్ష్మి ఉత్తమ మహిళా ఆఫీసర్‌గా అవార్డులు దక్కించుకున్నారు. అన్ని విభాగాల్లో రాజమహేంద్రవరం సెబ్ నార్త్ స్టేషన్ రన్నరప్ నిలిచింది. ఎంపికైన వారికి కమిషనర్ రవిప్రకాశ్ విజయవాడలో గురువారం అవార్డులు అందజేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి గిడుగుకు 32,508 ఓట్లు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో గిడుగు రుద్రరాజు

రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజుకు 32,508 ఓట్లు లభించాయి.గతం కంటే కాస్త మెరుగయ్యాయి.జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఆయనకు ఓట్లు పడ్డాయి. అనపర్తిలో 1976, రాజానగరంలో 3007,రాజమండ్రి సిటీలో 5936, రాజమండ్రి రూరల్‌లో 6719, కొవ్వూరులో 4,798,నిడదవోలులో 3717, గోపాలపురంలో 5288 ఓట్లు లభిం చాయి.జిల్లాలో మూడో స్థానం దక్కించుకున్నారు. గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి తమ పార్టీని ప్రజలు బాగా ఆద రిస్తారని, ఇప్పటికే తమకు అండగా ఉన్న ఓటర్లందరికీ కృత జ్ఞతలు తెలి పారు.గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజల ఆంకాంక్షల మేరకు అందరూ పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను గురువారం కలిసి ఇక్కడ పరిస్థితి వివరించానన్నారు.

చంద్రబాబును కలిసిన అచ్చిబాబు, ముప్పిడి

కొవ్వూరు, జూన్ 6: టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను గురువారం కొవ్వూరు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలో కొవ్వూరు కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య(అచ్చిబాబు), ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ఆళ్ల హరిబాబు గురువారం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించడం పట్ల చంద్రబాబుని కలిసి అభినందనలు తెలియజేశామన్నారు. చంద్రబాబు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నియోజకవర్గ ప్రజలు నిలబెట్టారన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కష్టపడిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే విజేత ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అచ్చిబాబు నాయకత్వంలో నాయకులు, ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు.

లోకేశ్‌ను కలిసిన జవహర్



కొవ్వూరు/తాళ్లపూడి, జూన్ 6: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లిలో మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్, తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, పారిశ్రామికవేత్త గోరిజాల వెంకట ప్రసాద్ వేర్వేరుగా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జీవీ ప్రసాద్ కొవ్వూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ముప్పిడి వెంకటేశ్వరరావుని కలిసి అభినందనలు తెలిపారు.



చంద్రబాబుకు శేషారావు శుభాకాంక్షలు

నిడదవోలు, జూన్ 6: రాష్ట్ర ప్రజలంతా మీతోనే ఉన్నారని నారా చంద్రబాబునాయుడుతో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. గురువారం సాయంత్రం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధినేత చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిసి సంచలన విజయాన్ని అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాలకు పాటుపడాలి

కొవ్వూరు, జూన్ 6: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంతా శ్యాం రవిప్రకాష్ అన్నారు. కేంద్రం మెడలు వంచే అవకాశం చంద్రబాబుకు వచ్చిందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలన్నారు. గతంలో బీజేపీకి సొంత మెజార్టీ ఉందని, ప్రస్తుతం మన రాష్ట్రంపై ఆధారపడవలసి వచ్చిందని, దీనిని ఉపయోగించుకుని రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలన్నారు.

మహిళల అక్రమ రవాణాను నిరోధించాలి

కొవ్వూరు ఐసీడీఎస్ సీడీపీవో మమ్మీ



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో మమ్మీ

కొవ్వూరు, జూన్ 6: మహిళల అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యతని కొవ్వూరు ఐసీడీఎస్ సీడీపీవో డి.మమ్మీ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం కొవ్వూరులో మహిళల అక్రమ రవాణాపై అంగన్వాడీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. మమ్మీ మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా నేరమని, ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారన్నారు. ప్రతిరోజు ఎంతోమంది యువతులు మోసపోతున్నారన్నారు. ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ తమ సంస్థ మహిళల అక్రమ రవాణా, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తోందని, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీసు, విద్యా, న్యాయ శాఖల సమన్వయంతో 28200 మంది మహిళలను వారి నుంచి కాపాడి పునరావాసం కల్పించామన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుంచి వచ్చిన మెసేజ్‌లు, కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రాఫికింగ్‌కు గురయితే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజ్వల సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శివ, సుప్రియ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

కందుల దుర్గేష్‌కు నాయకుల అభినందనలు

పెరవలి, జూన్ 6: నిడదవోలు కూటమి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కందుల దుర్గేష్‌ను మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నెల రోజులు పాటు ప్రచారంలో పాల్గొని కష్టపడి పని చేసినందుకు కార్యకర్తలకు, దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం కార్యకర్తలందరికి ప్రభుత్వ పథకాల్లో న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నిరంకుశ పాలనకు చరమగీతం

కేవీపీఎస్ నాయకుడు జువ్వల రాంబాబు



అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు

నిడదవోలు, జూన్ 6: రాష్ట్రంలో దళితుల అణచివేత, పథకాలు రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు దళితులు గుణపాఠం చెప్పారని కేవీపీఎస్ నాయకుడు జువ్వల రాంబాబు అన్నారు. గురువారం నిడదవోలులోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులంతా వైసీపీని నమ్మి అధికారంలోకి తీసుకొస్తే తిరిగి వారికే అన్యాయం చేసిందన్నారు. వైసీపీ ఓటమి పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నిడదవోలు పట్టణ ప్రథమ పౌరుడు, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణకు కనీసం కుర్చీ వేయకుండా నిల్చోపెట్టి శ్రీనివాస్‌నాయుడు మాత్రమే కూర్చుని మాట్లాడడం ఆయన నియంతృత్వ నిరంకుశ పాలనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వకపోవడం అభ్యంతరకరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గండి శ్రీనివాసరావు, పిట్టా నాగరాజు, ప్రభాకరరావు, ప్రసాద్, పి.శ్రీను, పోలుమాటి శేఖర్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం కోసం 43 రోజుల హోమం



ప్రకాశరావుపాలెంలో హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి, బాపిరాజు, బ్రహ్మారాజు దంపతులు

నల్లజర్ల, జూన్ 6: కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో మద్దిపాటి వెంకట్రాజు, రాజమహేంద్రవరం పార్లమెంట్‌లో పురందేశ్వరి విజయం సాధించాలని కోరుతూ 43 రోజులుగా ఉపసర్పంచ్ యద్దనపూడి బ్రహ్మారాజు,లక్ష్మి దంపతులు హోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమం గురువారం ముగింపు కావడంతో ఘనంగా పూర్ణాహుతి నిర్వహించారు. వేద పండితుడు శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలకు

హైకోర్టు న్యాయవాది పాదయాత్ర

అనపర్తి, జూన్ 6: అనపర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థిత్వం నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ఖరారు కావాలని కోరుతూ ద్వారకా తిరుమల చినవెంకన్నకు రామవరం గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి మొక్కుకున్నారు. నల్లమిల్లి అభ్యర్థిత్వం ఖరారై ఎన్నికల్లో విజయం సాధించడంతో శివారెడ్డి గురువారం రామవరం ద్వారకా తిరుమలకు బయలుదేరారు. పాదయాత్రను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యువనేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు.. తగ్గించేెన్



4 వేల పింఛనుదారులు ఏమయ్యారు?

- ఆరు నెలలుగా తగ్గింపు
- జాబితా నుంచి తొలగింపు
- 22 మండలాల్లో బాధితులు
- అత్యధికంగా రాజమండ్రిలో 452
- పింఛను అందక లబోదిబో
- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- వచ్చే ప్రభుత్వం చూడాలని వేడుకోలు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

వృద్ధుల పింఛన్లు గాలిలో కలిసిపోయాయి.. చిన్న చిన్న కారణాలతో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 4 వేల మందికి పింఛన్లు నిలుపుదల చేశారు. దీంతో పింఛను లబ్ధిదారులు ఏం జరిగిందో తెలియక నేటికీ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. జనవరి నుంచి చూస్తే జూన్ 1కి వచ్చే సరికి జిల్లాలో సుమారు 4వేల పింఛన్లు లెక్కల్లోలేకుండా పోయాయి. జగన్ ఏ పని చేసినా ఆ లెక్కలో పక్కాగా మోసం, కుట్ర దాగి ఉంటుందనే వాస్తవానికి పింఛన్ల లబ్ధిదారుల సంఖ్యే నిదర్శనం. పింఛను స్వల్ప మొత్తంలో పెంపుదల చేసి ఆ మేరకు లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చారు. పింఛను పెంపుదల చేసిన జనవరి నుంచీ చూస్తే జూన్ 1కి వచ్చే సరికి జిల్లాలో 4 వేల పింఛన్లు 'ఫ్యాను గాలి'లో కలిసిపోయాయి. అంత పెద్ద మొత్తంలో పింఛనుదారుల సంఖ్యలో ఎందుకు కోత పడిందనే ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతి మండలం లోనూ పింఛన్లు రద్దు చేశారు. అత్యధికంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 452, రూరల్‌లో 249 మంది పింఛను ఎగిరిపోయింది. మొత్తం 22మండలాల్లో 3391 మంది లబ్ధిదారులను పింఛన్ల జాబితా నుంచి తీసేశారు. హెచ్‌ఐవీ పింఛన్లు జనవరి 1కి 2392 ఉండగా వాటిలో ఎన్ని కోసేశారో అధికారులు వెల్లడించలేదు. మొత్తానికి జనవరి 1కి లబ్ధిదారుల సంఖ్య 2,48,084 ఉండగా జూన్ 1కి వచ్చేసరికి 2,42,300కి తగ్గింది. ఈ లెక్కన 5783 పింఛన్లు వ్యత్యాసం ఉంది. వీటిలో 2392 హెచ్‌ఐవీ పింఛన్లు ఉన్నాయి. అయితే వీటిలో ఎన్ని తగ్గించారనే సమాచారం లేదు. కొత్త పింఛనుదారులు పెరిగినా లబ్ధిదారుల సంఖ్య మాత్రం పెరగడం లేదు.ఏవో చిన్న చిన్న కారణాలతో పింఛను నిలుపుదల చేయడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలో మొత్తం సుమారు 4 వేల పింఛన్లను రద్దు చేసినట్టు తెలుస్తోంది. ఇది చాలదన్నట్టు ఉన్న లబ్ధిదారులకైనా సక్రమంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నారా అంటే అదీ లేదు. పండుటాకులను ఈ నెలా ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు. పింఛన్లు ఈ నెల కూడా బ్యాంకుల ద్వారానే ఇవ్వడంతో వృద్ధులు బ్యాంకుల ఎదుట క్యూ కడుతున్నారు.. బ్యాంకు సిబ్బంది చీకొడుతున్నా పాపం పింఛనుదారులు మాత్రం ఏం చేయాలో తెలియక అక్కడే గంటల తరబడి నిలబడి ఉంటున్నారు.. మరో వైపు బ్యాంకు సిబ్బంది బ్యాంక్ సర్వీస్ సెంటర్లకు వెళ్లి పింఛన్లు తీసుకోవాలని చెప్పడంతో అక్కడా పెద్ద ఎత్తున క్యూలు ఉంటున్నాయి. ఒక్కో లబ్ధిదారు నుంచి సుమారు రూ.100లు తీసుకుని రూ.2900 చేతిలో పెడుతున్నారు. దీనిపై వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతకాలం ఈ కష్టం అంటూ బాధపడుతున్నారు.ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న విడుదలైంది. ఆ నెల పింఛను ఏప్రిల్‌లో సచివాలయ సిబ్బంది ద్వారా సునాయాసంగా కేవలం రెండు రోజుల్లోనే ఇంటింటికీ పంపిణీ చేశారు. అదే తప్పయినట్టు జగన్ మనసు మళ్లీ మారిపోయింది. సచివాలయ సిబ్బందితో పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేస్తే ఓట్లు పడవన్న ఉద్దేశంతో బ్యాంకుల్లో వేయించారు.. పోలింగ్ ముగిసినా ఈ నెల పింఛన్లు బ్యాంకుల్లోనే వేయడంతో వృద్ధులు లబోదిబోమంటున్నారు. వచ్చే ప్రభుత్వమైన తమ పింఛన్ల పునరుద్ధరణపై దృష్టి సారించి, ఇంటి వద్దే పంపిణీ చేయాలని వేడుకుంటున్నారు.

మండలాల వారీగా రద్దు ఇలా..

మండలం	జనవరి 1కి	జూన్ 1కి	రద్దు
అనపర్తి	10586	10466	120
బిక్కవోలు	10958	10809	149
రంగంపేట	9192	9055	137
దేవరపల్లి	11364	11199	165
గోపాలపురం	9397	9261	136
నల్లజర్ల	11842	11672	170
గోకవరం	10866	10720	146
చాగల్లు	9735	9529	206
కొవ్వూరు	10438	10287	151
కొవ్వూరు అర్బన్	4065	4018	047
తాళ్లపూడి	8060	7952	108
నిడదవోలు	10710	10570	140
నిడదవోలు అర్బన్	4418	4348	070
పెరవలి	10571	10449	122
ఉండ్రాజవరం	10701	10536	165
రాజమండ్రి	29944	29492	452
రాజమండ్రి రూరల్	20141	19892	249
కడియం	12325	12160	165
కోరుకొండ	12710	12505	205
రాజానగరం	15769	15611	158
సీతానగరం	11899	11769	130

మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నల్లజర్ల, జూన్ 6: మలేరియా రహిత సమాజం నిర్మించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో నరేష్‌కుమార్ అన్నారు. మలేరియా నివారణా మాసోత్సవాల సందర్భంగా గురువారం నల్లజర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, వర్ష కాలంలో దోమల ఎక్కువ ఉండడం వల్ల పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన సమాజంగా తీర్చిదిద్దాలన్నారు.



మలకపల్లిలో ఉపాధి కూలీలకు అవగాహన కలిగిస్తున్న వైద్య సిబ్బంది



నల్లజర్లలో వైద్యాధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో నరేష్‌కుమార్

కార్యక్రమంలో డాక్టర్ తెల్లం గంగాధర్, జీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని మలకపల్లి పీహెచ్‌సీ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు దోమల నివారణ, నియంత్రణపై అవగాహన కలిగించారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వాడి పడేసిన టైర్లు, తాగి పడేసిన కొబ్బరిబొండాల్లో చేరిన నీటిలో దోమలు గుడ్లు పెరుగుతాయని, మలేరియా బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రవీణ్‌కుమార్, తేజస్విని, పూర్ణావతి పాల్గొన్నారు.

జీఎస్ఎల్‌లో నేడు, రేపు..

యుక్త శస్త్ర చికిత్స కోర్సుపై వర్క్‌షాప్

రాజానగరం, జూన్ 6: భారతదేశంలోనే తొలిసారిగా రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో యుక్త శస్త్ర చికిత్స(ఫండమెంట్ యూస్ ఆఫ్ సర్జికల్ ఎనర్జీ(ఫ్యూజ్) కోర్సుపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు జీఎస్ఎల్ మెడికల్ కళాశాల సర్జన్ ప్రొఫెసర్, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ గన్ని భాస్కరరావు గురువారం తెలిపారు. అమెరికన్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్, ఎండోస్కోపిక్ సర్జన్స్ సొసైటీ(ఎస్ఏజీఈఎస్), యూఎస్ఏ ఆమోదించిన ఈ ప్రాథమిక కోర్సుకు లైఫ్ టైమ్ సర్టిఫికెట్ అందిస్తుందని చెప్పారు. ఇది అన్ని విభాగాల సర్జన్లకు, సర్జరీ పీజీ విద్యార్థులకు ఒక ముఖ్యమైన విద్యా అవకాశమని అన్నారు. ఈ నెల 7,8 తేదీల్లో జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఫ్యూజ్ కోర్సు, శస్త్ర చికిత్సలో ఎనర్జీ ఆధారిత పరికరాల సురక్షిత వినియోగంపై ఐదుగురు అమెరికన్ సర్జన్లు సమగ్ర శిక్షణ అందిస్తారన్నారు. శిక్షణ పొందిన వారు ఎలక్ట్రో సర్జరీ ప్రాథమిక అంశాలు, ఆపరేటింగ్ రూమ్ అగ్ని ప్రమాదాలు వంటి ప్రతికూల సంఘటనలకు అవకాశాలు, నివారించే పద్ధతులు, వివిధ శస్త్ర చికిత్స విభాగాల్లో ఉపయోగించే ఎనర్జీ పరికరాలు గురించి సమగ్ర అవగాహన పొందుతారని చెప్పారు. ఇది భారతదేశంలో శస్త్ర చికిత్స విద్యలో ఒక ముఖ్యమైన పురోగతిగా నిలుస్తుందన్నారు. దీనిలో పాల్గొనే వారికి శస్త్ర చికిత్సలో ఎనర్జీ పరికరాల సురక్షిత వినియోగంపై తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి అవకాశం లభిస్తుందని, అలాగే రోగుల ఫలితాలు, శస్త్ర చికిత్స రంగాన్ని అభివృద్ధి చేస్తుందని డాక్టర్ భాస్కరరావు వివరించారు. మరిన్ని వివరాలు, నమోదు కోసం డాక్టర్ సమీర్ రంజన్‌నాయక్ 95505 21218; డాక్టర్ అన్నపూర్ణ 98854 46606, డాక్టర్ ఆనంద్ 89390 63510 నెంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

టీడీపీ విజయంపై హర్షం



తాళ్లపూడి, జూన్ 6: కొవ్వూరు ఎమ్మెల్యేగా ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీగా పురందేశ్వరి విజయం సాధించిన నేపథ్యంలో మండలంలోని అన్నదేవరపేటలో సీనియర్ నాయకుడు అల్లూరి విక్రమాదిత్యను రజక సంఘ సభ్యులు కలిసి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. పార్టీ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6 : విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు నక్కా చిట్టి బాబు ఆధ్వర్యంలో నగరంలోని విశ్వబ్రాహ్మణులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ నామగిరి బాబ్జి, సంఘం అధ్యక్షుడు లక్కోజు వీరభద్రరావు, రాష్ట్ర నాయకులు పమిడిపల్లి కోటేశ్వరరావు, అప్పలాబత్తుల సత్తిబాబు, గండేబత్తుల శ్యామ్, చించినాడ తాతాజీ, దర్నాలకోట వెంకటేశ్వరరావు, పాలవలస బాబ్జి, సింహాద్రి కోటిలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోమాలమ్మకు 108 బిందెలతో జలాభిషేకం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6: కూటమి విజయంతో మహిళలు మొక్కుతీర్చుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాజమహేంద్రవరం ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి శ్రీనివాస్ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తే 108 బిందెలతో సోమాలమ్మకు జలాభిషేకం చేస్తామని మహిళలు మొక్కుకున్నారు. కోరిక తీరడంతో గురువారం టీడీపీ అంగన్‌వాడీ కమిటీ అధ్యక్షురాలు బోను ఈశ్వరి, తెలుగు మహిళా అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి కొత్తపేట నుంచి 108 బిందెల నీళ్లతో గరగ నృత్యాల మధ్య సోమాలమ్మ ఆలయానికి చేరుకుని జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ టీడీపీ ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకిరామయ్య, రుంకాని విజయ్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, శనపతి సత్తిబాబు, బంగారు నాగేశ్వరరావు, కిలపర్తి నాగభూషణం, కడియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోదావరిలో మహిళ మృతదేహం



తాళ్లపూడి, జూన్ 6: తాళ్లపూడిలోని పాత లాంచీ రేవులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైందని పోలీసలు తెలిపారు. ఆమెకు సుమారు 50 ఏళ్ల వయస్సు ఉండొచ్చని, ఒంటి మీద ఎరుపు రంగు అంచు ఆకుపచ్చ రంగు చీర ఉందని, మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు పోలీస్‌స్టేషన్ సమాచారం ఇవ్వాలని పోలీసులు చెప్పారు.

మద్యం సీసాలతో ఒకరి అరెస్టు

దేవరపల్లి, జూన్ 6: దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించగా గౌరీపట్నంలో 8 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు సీఐ కేవీ స్వామి తెలిపారు. దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

42 ఏళ్ల తరువాత కలిశారు..

కొవ్వూరు, జూన్ 6: కొవ్వూరు మండలం దొమ్మేరు ఎస్‌పీవీకేఆర్ పాఠశాలలో 1981-82 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కొవ్వూరులోని యువరాజ్ కల్యాణ మండపంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పి.నాగరత్నం ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులంతా కలిశారు. ఒకరినొకరూ ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకుని రోజంతా ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు.



నియంత పాలనకు చరమగీతం హర్షణీయం

పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 6: ప్రపంచంలో అరాచకత్వంతో పరిపాలన చేసిన ఏ నాయకుడు చరిత్రలో విజయం సాధించలేదని, రాష్ట్రంలో ఇదే జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాచైతన్యంతో రాష్ట్రంలో నియంత పాలన అంతమైందని హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా భయం గుప్పెట్లో బతికిన ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో ప్రతీకారం తీర్చుకున్నారన్నారు. అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబే న్యాయం చేస్తారని ప్రజలు పూర్తిగా విశ్వసించారని, అందుకే కూటమికి అధికారం అప్పగించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను, ప్రజాస్వామ్యవాదులను, ప్రజలను అణచివేయాలని చూస్తే ఫలితాలు ఈ విధంగానే ఉంటాయన్నారు.

కాలభైరవస్వామికి పూజలు



మొక్క నాటుతున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

ధవళేశ్వరం, జూన్ 6: ధవళేశ్వరం నీటి పారుదల శాఖ కార్యాలయాల వద్ద సాయి హనుమాన్ ఆలయంలోని కాలభైరవ స్వామికి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ట్రస్టీ పి.శేషకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో నీరుపారుదల శాఖ ఎస్ఈ జె.శ్రీనివాసరావు, సిబ్బంది, ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం, పక్కనే ఉన్న పార్కులో జువ్వి, వెలగ, మోదుగ, ఉసిరి, కదంబం మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెడ్ వర్క్స్ ఈఈ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, ఏఈ సాయిరాం, ఏపీ ఎన్జీవో నాయకులు బొబ్బిలి శ్రీనివాసరావు, లక్ష్మణుడు ,సైనీ, కె.దేవి, లయన్స్ క్లబ్ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు, జీవీఎన్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కాపవరంలో ఘనంగా పట్లమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న నల్లమిల్లి

బిక్కవోలు, జూన్ 6: కాపవరం గ్రామ దేవత శ్రీపట్లమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం రాత్రి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ కొట్టు రామకృష్ణ, టీడీపీ నాయకులు ప్రభుదాస్, మణికంఠ, ఆదినారాయణ, చక్రరావు, రవి తదితరులున్నారు.

బీవీఆర్ సహకారం మరువలేనిది : బత్తుల



బీవీఆర్‌కు స్వీట్ తినిపిస్తున్న బత్తుల

కోరుకొండ, జూన్ 6: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి అందించిన సహాయ సహకారాలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఆయనను బూరుగుపూడిలోని టీడీపీ కార్యాలయం వద్ద గురువారం బత్తుల దంపతులు అభినందించి, సత్కరించారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ ఓట్లు చీలిపోకుండా అన్నీ గాజుగ్లాసు గుర్తుపై పడే విధంగా బదలాయింపు చేయడంలో బీవీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగేశవరావు, అడపా వీరబాబు, మళ్ళ అప్పల నర్సారావు, మార్ని రాము, కందుల బాబురావునాయుడు, గండి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వేగుళ్లను కలిసిన చంటిబాబు



దివాన్‌చెరువు, జూన్ 6: ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ప్రజలు అపూర్వ మద్దతిచ్చి అఖండ విజయం చేకూర్చారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు అన్నారు. మండపేట ఎమ్మెల్యేగా నాలుగోసారి ఎన్నికైన సందర్భంగా వేగుళ్ల జోగేశ్వరరావును గురువారం మండపేటలో కలిసి సత్కరించినట్టు ఇక్కడ విలేకరులకు తెలిపారు. తాను ఎన్నికల పరిశీలకుడిగా పనిచేసిన మండపేట నియోజకవర్గంలో వేగుళ్లకు 44,435 ఓట్లు మెజారిటీ లభించడం సంతోషంగా ఉందన్నారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 6: కాకినాడలో విక్టరీ సూటో ఖాన్ కరాటే మాస్టర్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం విద్యార్థులు సత్తా చాటారని మాస్టర్ పిల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. 8నుంచి 18 ఏళ్ళ వయసున్న విద్యా ర్థులు కటాస్, స్పారింగ్‌లో ప్రతిభను కనబరిచారని తెలిపారు. విద్యార్థులు సీహెచ్.మురళీ, ఏ.పవన్, జె.నవ్యసిహెచ్.జైదీప్, జె.శశాంత్, ఎన్.వీహస్ సూ ర్య, కె.జాక్సాస్, పి.పూజ, ఎన్.శ్రీలక్ష్మీలత ఎండీ ఆయేషా, పి.శ్రీరామ్, ఏ.అహా షేక్, కె.హర్షల్, కె.జయకర్, కె.దివాకర్ గోల్డ్‌మెడల్స్ సాధించారని తెలిపారు.

సినిమా గైడ్

కొవ్వూరు
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1: లవ్ మీ
వై.స్క్రీన్2 : గంగం గణేశా
దేవిశ్రీ(గాయత్రి) : భజే వాయువేగం
అనన్య : గ్యాంగ్ ఆఫ్ గోదావరి

నిడదవోలు
వీ మ్యాక్స్ : గంగం గణేశా
రాధాకృష్ణ : భజే వాయువేగం
శ్రీగణపతి : గ్యాంగ్ ఆఫ్ గోదావరి

దేవరపల్లి
శ్రీరామ్ సినీ మ్యాక్స్ : మనమే
శ్రీరామ్ సినీ మ్యాక్స్ : మనమే

నల్లజర్ల
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1 : భీమా
స్క్రీన్ 2 : ప్రేమలు
శ్రీనివాస : గామి